
Email : telanganaveenaoffcial@gmail.com

Title Code : 12280

# తెలంగాణ వీణ

నిజం నిగ్గు తేలుద్దాం..

సంపుటి :1 | సంచిక: 143 | హైదరాబాద్ | శనివారం | 03 -02 - 2024 | పేజీలు: 8 | రూ.4/-






## ఆదిలాబాద్‌ను దత్తత తీసుకుంటా: సిఎం రేవంత్ రెడ్డి

**తెలంగాణ వీణ/ఆదిలాబాద్:** 'దళిత గిరిజన దండోరా సభ'ను ఇక్కడే నిర్వహించుకున్నామని సిఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఇంద్రవెల్లి మట్టికి గొప్పతనం ఉందన్నారు. ఇక్కడ వేసే అడుగులో పోరాట పటిమ ఉందన్నారు. చరిత్ర పుటలో పౌరుషం గురించి చర్చించాలంటే రాంజీగోండ్ గురించి ప్రస్తావించాలని చెప్పారు. రాంజీగోండ్ పోరాట స్ఫూర్తిని ఆర్శంగా తీసుకున్నాని రేవంత్ తెలిపారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన మాట ప్రకారం వెనుకబడ్డ ఆదిలాబాద్ ను దత్తత తీసుకుంటామని సిఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు.అందులో భాగంగానే శుక్రవారం రూ 60 కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశామని వెల్లడించారు. ఆదివాసీ ప్రాంతాన్ని అభివృద్ధివైపు నడిపించే బాధ్యత తీసుకుంటామని పేర్కొన్నారు. గూడేలకు రోడ్లు, నాగోబా ఆలయ అభివృద్ధి పనులను ప్రారంభించామన్నారు. అమరవీరుల స్థూపం సాక్షిగా కెసిఆర్ పాలనను అంతం చేశామని చెప్పారు. కెసిఆర్ కుటుంబం కోసమే రాష్ట్రం వచ్చిందా? అని ప్రశ్నించిన సిఎం రేవంత్ తెలంగాణ రాష్ట్రాన్ని విధ్వంస రాష్ట్రంగా మార్చారని మండిపడ్డారు.

# ఆటో డ్రైవర్ సోదరులను కాంగ్రెస్ ఆదుకోవాలి

- ఆటోడ్రైవర్ల ఆత్మహత్యలకు వెంటనే అడ్డుకట్ట వేయాలి - 15 మంది ఆటోడ్రైవర్లు ఆత్మహత్య చేసుకున్నా స్పందించరా ?
- ఉపాధి లేక ప్రజాభవన్ ముందే ఆటోను తగలబెట్టుకున్నా కనికరించరా?
- ఆత్మహత్య చేసుకున్న ఆటో డ్రైవర్ల కుటుంబాలకు ప్రభుత్వం వెంటనే 10 లక్షల ఎక్స్రేషియా చెల్లించాలి - ఉపాధి కోల్పోయిన ప్రతి ఆటో డ్రైవర్ కుటుంబానికి నెలకు రూ.10 వేల ఆర్థిక సహాయాన్ని అందించాలి - సీఎం రేవంత్‌కు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్ బహిరంగ లేఖ



**తెలంగాణ వీణ/మేడ్చల్:** ప్రజాపాలన తెస్తామని అడ్డగోలు హామీలతో అధికారంలోకి వచ్చిన మీ ప్రభుత్వం ప్రజావ్యతిరేకిగా మారిపోయింది. అనాలోచిత విధానాలతో, ఒక హామీ అమలుచేసే హడావుడిలో మరో వర్గాన్ని తీవ్రంగా దెబ్బతీస్తున్న తీరు మీ పాలనా వైఫల్యాన్ని కళ్లకు కడుతోంది. అందుకు నిలువెత్తు నిదర్శనమే.. రాష్ట్రంలో రోజురోజుకూ తీవ్రమవుతున్న ఆటోడ్రైవర్ల సంక్షోభం.గత పదేళ్లు తెలంగాణలో సబ్బండవర్గాలు సంతోషంగా ఉంటే.. కేవలం మీ 55 రోజుల పరిపాలనలో సమాజాంలోని అనేక వర్గాలు ఆగమవుతున్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న నిరుపేద బడుగు బలహీన వర్గాలకు చెందిన ఆటో డ్రైవర్లు మీ వల్ల ఇవాళ రోడ్డున పడ్డారు. ఇంతకాలం చెమటోడ్చి తమ కుటుంబాలను పోషించుకుంటున్న ఆటోడ్రైవర్ల పరిస్థితి ఇవాళ రాష్ట్రంలో అగమ్యగోచరంగా మారింది. ఆటో డ్రైవర్లు అన్నమో రామచంద్ర అంటూ ఆవేదన చెందుతున్నారు. ఆటోలకు గిరాకీ లేకపోవడంతో కుటుంబాలను ఎలా పోషించుకోవాలో తెలియక ఇటీవలి కాలంలో ఏకంగా 15 మంది ఆటోడ్రైవర్లు రాష్ట్రవ్యాప్తంగా ఆత్మహత్యలు చేసుకున్నారంటే.. పరిస్థితి ఎంత చేజారిపోయిందో అర్థమైపోతోంది. ఆటోలు ఎక్కే వాళ్లు లేకపోవడంతో తమ కుటుంబం గడవని పరిస్థితిని వారు ఎదుర్కొంటున్నారు. పిల్లల ఫీజులు ఎలా చెల్లించాలో అర్థంకాక మానసిక వేదన అనుభవిస్తున్నారు. వీటికి తోడు కిరాయి ఆటోలు నడుపుకునే డ్రైవర్ల పరిస్థితి మరింత దుర్భరం. అద్దెకు తెచ్చిన ఆటో కిరాయి పైసలు కూడా రాకపోవడంతో.. ఇక బతుకు బండిని లాగేదెలా అని లక్షలాది మంది ఆటో డ్రైవర్లు ఆందోళనలో ఉన్నారు. ఇక అప్పు తెచ్చి ఆటోలు కొని నడుపుతున్న డ్రైవర్ల పరిస్థితి చెప్పాల్సిన అవసరం లేదు. ఇవన్నీ ఒక ఎత్తయితే గురువారం ఒక గిరిజన ఆటోడ్రైవర్ సోదరుడు ఏకంగా

వివరాలు 2లో

## మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదగనున్న భారత్ : మోదీ

**తెలంగాణ వీణ/ఢిల్లీ:** కేంద్రంలో ఎన్డీయే 3 హయాంలో భారత్ ప్రపంచంలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరిస్తుందని ప్రధాని నరేంద్ర మోదీ శుక్రవారం ఆశాభావం వ్యక్తం చేశారు.ఢిల్లీలో జరిగిన భారత్ మొబిలిటీ గ్లోబల్ ఎక్స్‌పోను ఉద్దేశించి ప్రధాని మాట్లాడుతూ తాము మూడోసారి అధికాంంలోకి వచ్చిన తర్వాత ఐదేండ్లలో దేశం ప్రపంచంలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదుగుతుందని అన్నారు.తమ ప్రభుత్వ చర్యలతో గత పదేండ్లలో దేశంలో దాదాపు 25 కోట్ల మంది ప్రజలు పేదరికం నుంచి బయటపడ్డారని చెప్పారు.



2047 నాటికి భారత్ అభివృద్ధి చెందిన దేశంగా పురోగమిస్తుందని ఈ లక్ష్యం దిశగా సాగుతున్నామని అన్నారు. మొబిలిటీ రంగానికి ఇది స్వర్ణయుగమని చెప్పారు. ప్రస్తుతం దేశ ఆర్థిక వ్యవస్థ వేగంగా ఎదుగుతున్నదని అన్నారు.స్వయం ఆకాంక్షలు, ఆశలతో దేశంలో నూతన మధ్యతరగతి ఎదిగి వస్తోందని పేర్కొన్నారు. మధ్యతరగతి ఆదాయాలు విస్తరిస్తున్నాయని, ఇవన్నీ మొబిలిటీ రంగం నూతన శిఖరాలకు చేరేందుకు ఉపకరిస్తాయని చెప్పారు. 2014కు ముందు భారత్‌లో 12 కోట్ల కార్లు విక్రయిస్తే, 2014 నుంచి 21 కోట్లకు పైగా కార్లు అమ్ముడయ్యాయని వివరించారు.

## గ్రూప్-1 నోటిఫికేషన్.. ప్రభుత్వంపై కిషన్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు



**తెలంగాణ వీణ/హైదరాబాద్:** తెలంగాణ యవతను కాంగ్రెస్ పార్టీ మోసం చేసిందని రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఆరోపించారు. బిజెపి రాష్ట్ర పదాధికారుల సమావేశంలో కిషన్ రెడ్డి సమావేశం నిర్వహించారు. ఫిబ్రవరి 1న గ్రూప్-1 నోటిఫికేషన్ వేస్తామని ఎన్నికల్లో హామీ ఇచ్చింది. ఫిబ్రవరి 1 గడిచిపోయింది.. గ్రూప్-1 నోటిఫికేషన్ రాలేదని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. నమ్మి ఓటేసిన యువతను కాంగ్రెస్ పార్టీ నిట్టనిలువుగా మోసం చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇతర హామీలనూ వ్యూహాత్మకంగా దాటవేసే ప్రయత్నం చేస్తోందని కిషన్ రెడ్డి ఫైర్ అయ్యారు. కేంద్ర ప్రభుత్వ పథకాల లబ్ధిదారులతో సమావేశమవ్వాలని కిషన్ రెడ్డి నేతలకు సూచించారు. మండల, గ్రామ స్థాయి పార్టీ కమిటీలు బలోపేతం చేయాలన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో పనితీరుపై బూత్ కమిటీలు సమీక్షించుకోవాలని కిషన్ రెడ్డి సూచించారు.

## జార్ఖండ్ ప్రభుత్వాన్ని అస్థిరపరిచేందుకు భాజపా కుట్ర: రాహుల్ గాంధీ



**తెలంగాణ వీణ/రాంచీ:** జార్ఖండ్ ప్రభుత్వాన్ని అస్థిరపరిచేందుకు భాజపా యత్నించిందని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆరోపించారు. అయితే, ఆ పార్టీ కుట్రలకు 'ఇండియా' కూటమి ఎదురొడ్డి నిలిచిందని పేర్కొన్నారు.మాజీ సీఎం హేమంత్ సోరెన్ అరెస్టుతో జార్ఖండ్‌లో రాజకీయ సంక్షోభం నెలకొన్న తరుణంలో రాహుల్ ఆధ్వర్యంలోని 'భారత్ జోడో న్యాయ్ యాత్ర' శుక్రవారం పశ్చిమ బెంగాల్ నుంచి ఝూర?ండ్‌లోకి ప్రవేశించింది. రాష్ట్ర నూతన ముఖ్యమంత్రి చంపయీ సోరెన్ ఆయనకు స్వాగతం పలికారు. పాకుడ్ పట్టణంలో నిర్వహించిన సభలో రాహుల్ ప్రసంగించారు.అలాంటి వారు పార్టీని వీడటం మంచిదే: రాహుల్ గాంధీ"భాజపాకు ధన బలం, దర్యాప్తు సంస్థల అండ ఉంది. నేను, నా పార్టీ మాత్రం వాటికి భయపడలేదు. విభజనవాద భావజాలానికి వ్యతిరేకంగా పోరాడుతూనే ఉంటాం. దేశంలో అన్యాయం రాజ్యమేలుతోంది. అధిక ధరలు సామాన్యుడి నడ్డివిరుస్తున్నాయి. నిరుద్యోగ సమస్య వేధిస్తోంది. దేశంలో ఉపాధి కల్పనకు వెన్నెముకగా నిలిచిన చిన్న, మధ్య తరహా పరిశ్రమల వినాశనానికి మోదీ సర్కారు చేసిన నోట్ల రద్దు, జీఎస్టీలే కారణం" అని రాహుల్ గాంధీ విమర్శలు గుప్పించారు. రైతులు, యువత, అణగారిన వర్గాలకు ఆర్థిక, సామాజిక న్యాయం కోసమే ఈ యాత్ర చేపట్టినట్లు చెప్పారు. న్యాయ్ యాత్రకు పూర్తి మద్దతిస్తామని సీఎం చంపయీ సోరెన్ హామీ ఇచ్చారు.

## ఛత్తీస్‌గఢ్‌లో నక్సలైట్ల విధ్వంస కాండ



**తెలంగాణ వీణ/నారాయణ్‌పూర్ :** ఛత్తీస్‌గఢ్ నారాయణ్‌పూర్ జిల్లాలో రోడ్డు నిర్మాణం పనిలో ఉన్న ఒక మిక్సింగ్ మెషీన్‌ను, వాటర్ ట్యాంకర్‌తో ఉన్న ట్రాక్టర్‌ను నక్సలైట్లు దగ్ధం చేసినట్లు పోలీసులు శుక్రవారం వెల్లడించారు. కురుష్ణర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఝురావాహి,

వివరాలు 2లో

## ఓటమి శాశ్వతం కాదు.. కష్టపడితే గెలుపు మనదే : హరీశ్‌రావు



**తెలంగాణ వీణ/యాదాద్రి భువనగిరి :** ఓటమి శాశ్వతం కాదు. గెలుపునకు నాంది. బీఆర్ఎస్‌కు ఇది స్పీడ్ బ్రేకర్ మాత్రమేనని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. శుక్రవారం భువనగిరి అసెంబ్లీ నియోజకవర్గ బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలో ఎమ్మెల్యే జగదీష్‌రెడ్డితో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా హరీశ్ రావు మాట్లాడుతూ..ఓడిపోయిన నియోజకవర్గం సభలో పట్టనంతమంది రావడం మన బలానికి చిహ్నం అన్నారు.ఎన్నికల హామీలను నిలబెట్టుకోని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజలు గమనిస్తున్నారు. ప్రచారంలో అబద్ధాలు మాట్లాడిన

వివరాలు 2లో

## టిడిపి, కాంగ్రెస్ వేరుకాదు: పొంగులేటి




**తెలంగాణ వీణ/ఖమ్మం:** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలలో టిడిపి చేసిన సాయానికి మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు కాంగ్రెస్ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి థాంక్స్ చెప్పారు. 119 నియోజకవర్గాల్లో కాంగ్రెస్ నాయకులు ఆదమరిచి నిద్రపోయారేమో కానీ టీడీపీ వారు మాత్రం నిద్రపో కుండా పనిచేశారని ప్రశంసించారు. ప్రస్తుతం టిడిపి, కాంగ్రెస్ వేరు కాదు అని రెండు ఒకటేనని చెప్పారు. టిడిపి అధికారంలో లేదని ఎవరూ బాధ పడొద్దని సూచించారు. టిడిపోళ్లు చేసిన సాయాన్ని ఎప్పటికీ మర్చిపోము అని, భవిష్యత్తు రాజకీయాల్లో కలిసి పని చేద్దామని పొంగులేటి పిలుపునిచ్చారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలలో చాలా చోట్ల కాంగ్రెస్ అభ్యర్థులకు టిడిపి నేతలు మద్దతు పలికినట్టు టిడిపి వర్గాలు పేర్కొన్నాయి.

## ఛత్తీస్‌గఢ్‌లో నక్సలైట్ల విధ్వంస కాండ

(మొదటి పేజీ తరువాయి)

జీవ్లపదర్ గ్రామాల మధ్య గురువారం సాయంత్రం జరిగిన ఈ సంఘటనలో ఎవరూ గాయపడలేదని అధికారి ఒకరు తెలియజేశారు. ప్రాథమిక సమాచారం ప్రకారం,ఛత్తీస్‌గఢ రాజధానికి 300 కిలో మీటర్లకు పైగా దూరంలో ఉన్న రోడ్డు నిర్మాణ ప్రదేశానికి సాయుధ నక్సలైట్లు కొందరు దూసుకువచ్చి,అక్కడ పనిని నిలిపివేయవలసిందిగా కార్మికులను బెదరించినట్లు ఆయన తెలిపారు. అటుపిమ్మట నక్సలైట్లు మిక్సర్ మెషీన్‌ను, వాటర్ ట్యాంకర్‌తో కూడిన ట్రాక్టర్‌ను దగ్ధం చేశారని ఆయన తెలిపారు. ఆ దహనకాండ గురించి సమాచారం అందిన మీదట ఒక పోలీస్ బృందాన్ని శుక్రవారం ఉదయం ఆ ప్రదేశానికి పంపారని, నక్సలైట్ల ఆచూకీ తీయడానికి అన్వేషణ కార్యక్రమం మొదలైందని ఆ అధికారి తెలియజేశారు.

## ఓటమి శాశ్వతం కాదు.. కష్టపడితే గెలుపు మనదే : హరీశ్‌రావు

(మొదటి పేజీ తరువాయి)

కాంగ్రెస్ పార్టీపై అధికారంలోకి వచ్చాక ప్రజల్లో అసహనం పెరిగిందన్నారు. రైతుబంధు పడడం లేదని, జెడ్పీ చైర్మన్‌గా బాధ్యతతో సందీప్ రెడ్డి అడిగితే ఆయనను పోలీసులతో బయటికి పంపించారని ఆరోపించారు. మంత్రి చెప్పుతో కొట్టాలనడం ఏం సంస్కారం కోమటిరెడ్డి వెంకట్ రెడ్డికి నల్గొండపై ప్రేమ ఉంటే సాగునీటి ప్రాజెక్టులపై మాట్లాడాలని సూచించారు. రైతు బంధు పడడం లేదని ప్రశ్నిస్తే చెప్పుతో కొట్టాలనడం ఏం సంస్కారమని ప్రశ్నించారు. శ్రీశైలం, సాగర్ ప్రాజెక్టులకు కేఆర్ఎంబీకి అప్పగించడం వల్ల నల్గొండకు తీవ్ర నష్టం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.కాంగ్రెస్ ఎన్నికల్లో మన గురించి పచ్చి అబద్ధాలు చెప్పిందని పేర్కొన్నారు. ఎన్నికల హామీలను తప్పి ంచుకోవడానికి అసలు అప్పును రెట్టింపు చేసి గ్లోబెల్స్ ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. నర్సింగ్ ఉద్యోగాల భర్తీ ప్రక్రియ పూర్తి చేసింది బీఆర్ఎస్ ప్రభుత్వం. కాంగ్రెస్ అపాయింట్‌మెంట్ మాత్రమే ఇచ్చిందని గుర్తు చేశారు.మరి ఫిబ్రవరి 1న గ్రూప్ 1 నోటిఫికేషన్ ఎందుకివ్వలేదో జవాబు చెప్పాలని డిమాండ్ చేశారు. ఇచ్చిన హామీలను కాంగ్రెస్ అమ లు చేయడం లేదు. ఈ అంశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లి విస్తృతంగా ప్రచారం చేయాలని కార్యకర్తలకు సూచించారు. స్థానిక ఎన్నిక ల్లో కష్టపడి పోరాడి సత్తా చూపిద్దామన్నారు. అధికారపక్షమైనా, ప్రతిపక్షమైనా మనం ప్రజల పక్షం ఉందామన్నారు.

## సిఎం రేవంత్ రెడ్డిని కలిసిన ఒలింపిక్ గోల్డ్ మెడలిస్టు విజయేందర్ సింగ్



**తెలంగాణ వీణ/హైదరాబాద్:** ప్రముఖ బాక్సర్, ఒలింపిక్ గోల్డ్ మెడలిస్టు విజయేందర్ సింగ్ శుక్రవారం సిఎం రేవంత్ రెడ్డిని ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఏఐసీసీ సెక్రటరీ రోహిత్ చౌదరితో కలిసి అర గంట పాటు సమావేశమయ్యారు. 2008 బీజింగ్ ఒలింపిక్స్‌లో విజేందర్ కాంస్య పతకం గెలుచుకున్నాడు. 2009 వరల్డ్ ఛాంపియన్‌షిప్‌లో, 2010 కామన్వెల్త్ గేమ్స్‌లలోనూ కాంస్య పతకాలు గెలుచుకున్నాడు. విజేందర్ సింగ్ కాంగ్రెస్ పార్టీలో చేరి 2019 లోక్ సభ ఎన్నికల్లో దక్షిణ ఢిల్లీ లోక్ సభ స్థానం నుంచి పోటీ చేసి ఓడిపోయాడు. దక్షిణ ఢిల్లీ నుంచి బిజెపి గెలువగా, రెండో స్థానంలో ఆమ్ ఆద్మీ పార్టీ నిలిచింది. విజేందర్ సింగ్ మూడో స్థానంలో నిలిచాడు.

# ఆటో డ్రైవర్ సోదరులను కాంగ్రెస్ ఆదుకోవాలి

(మొదటి పేజీ తరువాయి)

బేగంపేటలోని ప్రజాభవన్ ముందు తనకు ఇంతకాలం బువ్వపెట్టిన ఆటోను చేతులారా తగలబెట్టుకున్న సంఘటన చూసి రాష్ట్రంలోని ప్రతి ఒక్కరి గుండె బరువెక్కింది. రెండు నెలలు నిండని మీ ప్రభుత్వ పాలనలో ఇప్పటివరకు దాదాపు 15 మంది డ్రైవర్ అన్నలు ఆత్మహత్యల చేసుకోవడం అత్యంత బాధాకరం. కుటుంబ పెద్దను కోల్పోవడంతో ఆయా ఆటోడ్రైవర్ల కుటుంబాలు దిక్కుతోచని పరిస్థితిని ఎదుర్కొంటున్నాయి. ఈ సమస్య తీవ్రరూపం దాలుస్తున్న తరుణంలోనే మా పార్టీ కార్మిక విభాగం ఆధ్వర్యంలో ఒక ప్రత్యేక కమిటీని వేశాం. ఆటో సంఘాలు, డ్రైవర్లతో వ్యక్తిగతంగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నాం. వాటన్నంటినీ ఒక నివేదిక రూపంలో తయారుచేసి మా పార్టీ కార్మిక విభాగం ఆధ్వర్యంలో ప్రభుత్వానికి పంపించాం. కానీ ఇప్పటివరకు మీ ప్రభుత్వం వైపు నుంచి దానిపై స్పందించిన పాపాన పోలేదు. అన్నం పెట్టిన ఆటో ఆకలి మంటల్లో కాలిపోయిన ఉదంతాన్ని చూసిన తరువాతైనా.. పరిస్థితి తీవ్రతను రాష్ట్ర ప్రభుత్వం అర్థం చేసుకోవాలని, రాష్ట్రంలోని 6.50 లక్షలాది మంది ఆటోడ్రైవర్ల పక్షాన కోరుతున్నాను. మీ అనాలోచిత విధానాల వల్ల గత రెండు నెలలుగా ఉపాధి లేక రోడ్డున పడ్డ ఆటోడ్రైవర్ల కుటుంబాలను పూర్తిగా ఆదుకోవాల్సిన బాధ్యత ముమ్మాటికీ మీ కాంగ్రెస్ ప్రభుత్వానిదే. అందుకే రాష్ట్రంలో ఉన్న ఆరున్నర లక్షల మంది డ్రైవర్లకు ప్రతినెలా 10 వేల చొప్పున ప్రభుత్వం ఆర్థిక సాయం అందించాలని బీఆర్ఎస్ పార్టీ పక్షాన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాను. 15 మంది ఆటోడ్రైవర్ల ఆత్మహత్యలకు కారణమైన ప్రభుత్వం వెంటనే వారి కుటుంబాలను ఆదుకునేందుకు ఒక్కో కుటుంబానికి 10 లక్షల చొప్పున ఎక్స్ గ్రేషియా ప్రకటించాలని కోరుతున్నాను. ఎన్నికల ప్రచారం సందర్భంగా రాహుల్ గాంధీ ఆటోలో ప్రయాణిస్తూ డ్రైవర్ల సమస్యలు తనకు తెలుసు అంటూ ఫోటోలకు ఫోజులిచ్చారు. ఆటో డ్రైవర్లతో సమావేశం పేరిట ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మీడియాలో వార్తలకు చూపిన తాపత్రయం, వారి సమస్య పరిష్కారానికి చూపలేదు. ఈ సమావేశం తర్వాత ఆటో డ్రైవర్ల సమస్యలపై ప్రభుత్వం తీసుకున్న చర్యలు ఏంటో తెలియజేయాలని డిమాండ్ చేస్తున్నాం. ఆటోడ్రైవర్లను విస్తృతంగా వాడుకున్న కాంగ్రెస్ పార్టీ, తీరా గట్టెక్కాక వారి జీవితాలతో ఇలా చెలగాటమాడటం అత్యంత దుర్మార్గమైన చర్య.ప్రజాభవన్ అని పేరు మారిస్తే సరిపోదు. ఆచరణలో చిత్తశుద్ధి ఉంటేనే ప్రజలు హర్షిస్తారు. ప్రజల సమస్యలు విని పరిష్కరిస్తామని ఆర్భాటపు ప్రకటనలు చేసిన ప్రజాభవన్ ముందే ఆటోకు ఒక డ్రైవర్ నిప్పుపెట్టుకున్నా.. ముఖ్యమంత్రి ఇప్పటివరకు దీనిపై స్పందించకపోవడం అత్యంత దురదృష్టకరం. అందుకే ప్రధాన ప్రతిపక్షంగా ప్రజల గొంతుక వినిపిస్తున్నాం. ఆటోడ్రైవర్లను అన్నివిధాలా ఆదుకోవాలని మా పార్టీ పక్షాన డిమాండ్ చేస్తున్నాం. లేకపోతే ఆరున్నర లక్షల మంది ఆటోడ్రైవర్లతో కలిసి ఉద్యమ కార్యాచరణ ప్రకటిస్తాం. ప్రభుత్వం మెడలు వంచి ఆటోడ్రైవర్లకు న్యాయం జరిగే వరకూ పోరాటం చేస్తాం.

# మతిభ్రమించి మల్లారెడ్డి ఆరోపణలు:బండ్ల గణేశ్


**తెలంగాణ వీణ/హైదరాబాద్ :** మాజీ మంత్రి మల్లారెడ్డిపై బండ్ల గణే ష్ ఫైర్ అయ్యారు. మతిభ్రమించి మల్లారెడ్డి ముఖ్యమంత్రి మీద ఆరోపణలు చేస్తున్నారని బండ్ల గణేశ్ ఆరోపించారు. విద్యార్థుల రక్తాన్ని పీల్చి ఫీజులు వసూల్ చేస్తున్నారని బండ్ల గణేశ్ మాజీ మంత్రి మల్లారెడ్డిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మల్కాజిగిరి ఎంపి స్థానం నుంచి పోటీ చేసేందుకు గాంధీభవన్‌లో బండ్ల గణేశ్ శుక్రవారం దరఖాస్తు చేసుకున్నారు. అనంతరం ఆయన గాంధీభవన్‌లో మాట్లాడుతూ రెండు నెల ల రేవంత్‌రెడ్డి పరిపాలన గురించి ప్రజలు సంతోషంగా ఉన్నారన్నారు. త్వరలో జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ మెజారిటీ సీట్లు గెలుస్తుందన్నారు. రేవంత్ రెడ్డి పరిపాలన చూసి కాంగ్రెస్ కార్యకర్తగా తాను గర్వపడుతున్నానని ఆయన అన్నారు.



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిజాయితీగా తెలంగాణను పరిపాలన అందిస్తున్నారని ఆయన తెలిపారు. రెండు నెలల రేవంత్‌రెడ్డి పాలన అద్భుతమని, రాబోయే అన్ని ఎంపి స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుందని బండ్ల గణేష్ విశ్వాసం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ కార్యకర్తగా రేవంత్ రెడ్డి పాలనను చూసి గర్వపడు తున్నానని బండ్ల గణేష్ అన్నారు. పార్టీ తనకు మల్కాజిగిరి నుంచి పోటీ చేసే అవకాశం ఇస్తే తప్పకుండా గెలుస్తానన్నారు. మాజీ మంత్రి మల్లారెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరాలనుకుంటే తీసుకునేది లేదని ఆయన స్పష్టం చేశారు. డబ్బులున్నాయని అహంకారమా? అంటూ మల్లారెడ్డిపై ఆయన మండిపడ్డారు. గోవాలో వెళ్లి వ్యాపారం చేసుకోవాలని మల్లారెడ్డికి ఆయన సూచించారు.

# మార్చి 18 నుంచి పది పరీక్షలు

**తెలంగాణ వీణ/వికారాబాద్:** మార్చి,18 నుంచి పదవ తరగతి పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని జిల్లా విద్యాశాఖ అధికారిణి రే ణుకాదేవి ఒక పకటనలో తెలిపారు. 18 రోజున ఫస్ట్ లాంగ్వేజ్ తెలుగు, 19 రోజున సెకండ్ లాంగ్వేజ్ హిందీ 21 రోజున థర్డ్ లాంగ్వేజ్ ఇంగ్లీష్, 23 రోజున గణితం తేదీ 26 రోజున సైన్స్ మొదటి పేపర్ ఫిజికల్ సైన్స్, 28 రోజున సైన్స్ సెకండ్ పేపర్ బయోలాజికల్ సైన్స్, 30 రోజున సాంఘిక శాస్త్రం, ఏప్రిల్,1 రోజున ఓ ఎస్ ఎస్ సి మెయిన్ పేపర్ లాంగ్వేజ్ పేపర్ 1ఒకేషనల్ థియరీ పరీక్షలు, తేదీ 2 రోజున ఓఎస్ఎస్సి మెయిన్ పేపర్ లాంగ్వేజ్ సెకండ్ పరీక్షలు జరుగుతాయి. సైన్స్ మొదటి పేపరు అనగా ఫిజికల్ సైన్స్ ఉదయం 9:30 నుండి 11 గంటల వరకు జరుగుతుందని,సైన్స్ సెకండ్ పేపర్ అనగా బయోలాజికల్ సైన్స్ ఉదయం 9:30 నుండి 11 గంటల వరకు జరుగుతుందని మిగతా అన్ని పరీక్షలు ఉదయం 9:30 నుండి మధ్యాహ్నం 12:30 వరకు జరుగుతాయన్నారు. ఈ సంవత్సరం కొత్తగా సైన్స్ సబ్జెక్టు కొరకు రెండు రోజులు పరీక్షలు నిర్వహించడం జరుగుతుంది. సైన్స్ మొదటి పేపర్ ఒక రోజున రెండో పేపరు ఒక రోజున నిర్వహించడం జరుగుతుందని, ఈ విషయాన్ని విద్యార్థులు తల్లిదండ్రులు ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు అందరూ గమనించవలసినదిగా జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీమతి జి. రేణుకదేవి తెలియజేశారు. పరీక్షలు ప్రశాంత వాతావరణంలో నిర్వహి ంచడం జరుగుతుందని ఆమె అన్నారు.



# ఏకస్వామ్య ఫాసిస్టు, నియంతృత్వ వ్యవస్థను తీసుకువచ్చేందుకు యత్నిస్తున్నారు : డి.రాజా

**తెలంగాణ వీణ/హైదరాబాద్ :** మోడీ ప్రజాస్వామ్యాన్ని అంతమొందించి, ఏకస్వామ్య ఫాసిస్టు, నియంతృత్వ వ్యవస్థను తీసుకువచ్చేందుకు ప్రయత్నిస్తున్నారని సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి.రాజా విమర్శించారు. అధ్యక్ష తరహా పరిపాలన దిశగానే ఒకే దేశం ఒకే ఎన్నిక అనే నినాదాన్ని తెరపైకి తీసుకువస్తున్నారనే కొందరు సందేహిస్తున్నారని చెప్పారు. త్వరలో జరిగే పార్లమెంటు ఎన్నికల్లో భారతదేశాన్ని బిజెపి ప్రభుత్వం నుండి విముక్తి కల్పించడమే లక్ష్యమని ప్రకటించారు. మరోసారి మోడీ అధికారంలోకి వస్తే దేశం, దేశ భవిష్యత్తు ఏమవుతుందో అనే ఆందోళన నెలకొన్నదని, అందుకే ఇండియా కూటమిలో సిపిఐ భాగస్వామిగా ఉన్నదన్నారు. భారతదేశాన్ని రక్షించేందుకు 'దేశ్ బచావో.. బిజెపి హఠావో..' ఇండియా కూటమి నినాదం ఇచ్చిందని, పార్లమెంటు ఎన్నికల్లో రాజ్యాంగానికి అనుగుణంగా లౌకిక, ప్రజాస్వామ్య విలువలతో పని చేసే పార్టీలు గెలవాలని అన్నారు.మూడు రోజుల పాటు జరిగే సిపిఐ జాతీయ సమితి సమావేశాలు శుక్రవారం హైదరాబాద్ సిపిఐ రాష్ట్ర కార్యాలయంలో ప్రారంభమయ్యాయి. సమావేశాలకు రామకృష్ణ పాండా, కూనంనేని సాంబశివరావు, నిషా సిద్ధూలు అధ్యక్ష వర్గంగా వ్యవహరిస్తున్నారు. జాతీయ సమితి సమావేశాల్లో డి.రాజా ప్రారంభోపన్యాసం చేస్తూ భారతదేశం ప్రజాస్వామిక దేశంగా ఉంటుందా, లౌకిక, గ్రణతంత్రంగా కొనసాగుతుందా? లేదా ఫాసిస్టు, నియంతృత్వ దేశంగా ఉండబోతుందా? అనే పరిస్థితిని ఎదుర్కొంటున్నామని చెప్పారు. అత్యంత క్లిష్టమైన పరిస్థితులలో జరిగే జాతీయ సమితి సమావేశాలలో తాజా రాజకీయాలతో పాటు బిజెపిని ఓడించడం, పార్లమెంటు ఎన్నికల్లో ఎలా వ్యవహరించాలనే అంశాలపై చర్చించనున్నట్లు తెలిపారు. బిజెపిని అధికారంలోని నుండి ఎలా తొలగించాలనేదే పెను సవాలు అని, దీనిని లౌకిక, ప్రజాతంత్ర పార్టీలు, శక్తులు ఎదుర్కోవాలని అన్నారు. రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని అణివేస్తున్న కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం నుండి దేశాన్ని విముక్తి చేయాలని, ఇందుకు వామపక్ష, ప్రజాస్వామ్య, లౌకిక పార్టీలు ఐక్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.

### కార్పొరేట్ కంపెనీల కోసం పని చేసే సర్కార్

కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన ఓటాన్ అకౌంట్ బడ్జెట్ పేదల కోసం ఏమీ ప్రకటించకపోగా, కార్పొరేట్ సంస్థలకు విధించే పన్నులను 32 శాతం నుండి 27 శాతానికి తగ్గించినట్లు ప్రకటించారని డి.రాజా అన్నారు. తద్వారా మోడీ ప్రభుత్వం ఎవరి పక్షపాతినో స్పష్టమైందన్నారు. సబ్ కా సాత్ సబ్ కా వికాస్..సబ్ కా వికాస్, సబ్ ప్రయాస్.. అన్నీ సబ్ అంటుందోని, కానీ వాస్తవ పరిస్తితుల్లో ఏం జరుగుతుందో అందరికీ తెలుసునని అన్నారు. యువత, మహిళలు, రైతులు, పేదలపై దృష్టి పెట్టామని కేంద్రం చెబుతుందని,ఈ వర్గాలకు మోడీ ప్రభుత్వం ఏం చేసిందని ప్రశ్నించారు. గతంలో హామీ ఇచ్చినట్లు యువతకు ఏటా రెండు కోట్ల ఉద్యోగాలిచ్చారా? రైతులకు ఆదాయం రెట్టింపు చేశారా? మహిళలపై అత్యాచారాలు, దారుణాలను అరికట్టారా? అని నిలదీశారు. మోడీ హయాంలో భారతదేశంలో ప్రపంచంలో ఐదవ అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదిగిందని, మరోసారి మోడీ అధికారంలోకి వస్తే మూడవ అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా మారుతుందని, ఇది మోడీ గ్యారంటీ అని చెబుతున్నారన్నారు. కాని దేశ ఆర్థిక వ్యవస్థ సంక్షోభంలో ఉన్నదన్నారు. పేదలను పట్టించుకోని మోడీ ప్రభుత్వం, పెద్ద పెద్ద కార్పొరేట్ కంపెనీలకు దాసోహంగా మారిందని, వారికి మద్దతుగా నిలుస్తోందని, అదానీ, అంబానీలకు దేశ సంపదను దోచిపెడుతోందని, వారి కోసమే పని చేస్తోందని రాజా మండిపడ్డారు. మోడీ పాలనలో యువత భవిష్యత్ అంధకారంగా




మారిందని ఆందోళన వ్యక్తం చేశారు. గ్రామీణ, పట్టణ నిరుద్యోగ సూచీని చూడాలని, వాస్తవ పరిస్థితులు ఇలా ఉంటే మోడీ ప్రభుత్వం మాత్రం యువతపై దృష్టి సారించామని చెప్పడం విడ్డూరమన్నారు. ఒకవైపు 25 కోట్ల మంది పేదరికం నుండి బైటపడ్డారని చెబుతున్నారని, అంతర్జాతీయ ఆకలి సూచీలో 125 దేశాల మధ్య భారత దేశం 111వ స్థానంలో ఉన్నదని, మోడీ ప్రభుత్వం మాత్రం పేదలపై ఫోకస్ పెట్టామని చెబుతుందన్నారు. మోడీ తన పదేళ్ల కాలంలో కాలంలో రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని, హక్కులను అణచివేశారని మండిపడ్డారు. కార్పొరేట్ అనుకూలంగా , కార్పొరేట్ కోసం ఈ ప్రభుత్వం పని చేస్తోందని మండిపడ్డారు.

### మోడీ రాముడు, గాంధీ రాముడు వేర్వేరు

రాముని పేరు చెప్పి ప్రజలను మోసం చేస్తున్నారని, మోడీ చెప్పే రాముడు, గాంధీ చెప్పే రాముడికి తేడా ఉన్నదన్నారు. కాని మోడీ హయాంలో మతతత్వ రాజ్యంగా మారుస్తోందని, రాజ్యాంగాని, అందులోని మౌలిక సిద్ధాంతాలను , ప్రజాస్వామ్యం, లౌకికవ్యవస్థను కాలరాస్తోందని విమర్శించారు. గత పార్లమెంటు సమావేశాలలో ఎంత మంది ఎంపిలను సస్పెండ్ చేశారో అందరికీ తెలుసునని అన్నారు. పార్లమెంటు ప్రజాస్వామ్యం ఉన్నతమైనదని, ప్రజాస్వామ్యంలో ప్రతిపక్షం పార్లమెంట్ కళ్లలాంటివని, ప్రతిపక్ష సభ్యులను గత పార్లమెంట్ సమావేశంలో సస్పెండ్ చేశారని విమర్శించారు. పార్లమెంటులో ప్రభుత్వాన్ని విమర్శించే హక్కు ఉంటుందని, పార్లమెంటు పని చేయకపోతే ప్రజాస్వామ్యం మరణిస్తుందని అంబేద్కర్ ఆనాడే చెప్పాడన్నారు. దేశ స్వాతంత్ర్యం గొప్ప త్యాగాలు చేసిన సిపిఐకి బిజెపి ప్రభుత్వాన్ని కూలదేసే బాధ్యత ఉన్నదన్నారు. భారతదేశ స్వాతంత్రంలో ఎలాంటి పాత్ర లేని బిజెపి ,ఆర్ఎస్ఎస్ కబంధ హస్తాల నుండి దేశాన్ని కమ్యూనిస్టులు విముక్తి చేయాలని రాజా పిలుపునిచ్చారు.

# కాంగ్రెస్‌లోకి గడల!

- ఖమ్మం, సికింద్రాబాద్ నుంచి ఎంపీ టికెట్ కోసం దరఖాస్తు
- గతంలో కొత్తగూడెం టికెట్ ఆశించిన మాజీ డీహెచ్
- టికెట్ హామీ ఇచ్చి, చివరి నిమిషంలో వనమాకు ఇచ్చిన కేసీఆర్
- మనస్తాపానికి గురయిన గడల
- ప్రస్తుతం లాంగ్ లీవ్‌లో ఉన్న డాక్టర్



**తెలంగాణ వీణ/హైదరాబాద్:** పబ్లిక్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్ మాజీ డైరెక్టర్, డాక్టర్ గడల శ్రీనివాస రావు కాంగ్రెస్ పార్టీ వైపు చూస్తున్నారు. లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ నుంచి పోటీకి ఆయన సిద్ధమయ్యారు. ఖమ్మం, సికింద్రాబాద్ పార్లమెంట్ స్థానాలలో ఏదో ఒక టికెట్‌ను ఆయన ఆశిస్తున్నారు. ఆయన తరఫున ఈ రెండు సీట్లకు శుక్రవారం గాంధీభవన్‌లో దరఖాస్తు చేశారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో సుమారు 60 స్థానాల్లో కొత్త అభ్యర్థులను కాంగ్రెస్ నిలబెట్టింది. రాజకీయాలపై ఆసక్తి ఉన్న, ప్రజాసేవ చేయాలనే ఆకాంక్ష ఉన్న విద్యవంతులకు టికెట్లు ఇచ్చి ప్రోత్సాహించింది. 52 మంది కొత్తవారు ఎమ్మెల్యేలుగా ఎన్నికయ్యారు. ఈ నేపథ్యంలోనే ప్రజాసేవ, రాజకీయాలపై ఆసక్తి ఉన్న డాక్టర్ గడల శ్రీనివాసరావు కాంగ్రెస్ నుంచి పోటీకి ఆసక్తి చూపుతున్నారు.ప్రజారోగ్య సంచాలకులుగా శ్రీనివాసరావు కరోనా సమయంలో తన పనితీరుతో సమర్థవంతమైన అధికారిగా పేరు తెచ్చుకున్నారు. ఆ తర్వాత కూడా వార్తల్లో వ్యక్తిగా నిలిచారు. కొత్తగూడెం వాస్తవ్యులైన గడల, తన తండ్రి పేరిట ట్రస్ట్ స్థాపించి అనేక సేవా కార్యక్రమాలు చేశారు. ఒక దశలో ఆయనకు కొత్తగూడెం ఎమ్మెల్యే అభ్యర్థిత్వాన్ని బీఆర్ఎస్ ఆఫర్ చేసింది. ఈ నేపథ్యంలోనే ఆయన కొత్తగూడెంలో గ్రౌండ్ ప్రిపేర్ చేసుకున్నారు. ఆయనకు టికెట్ కన్ఫామ్ అని అందరూ భావించారు. కానీ, చివరలో ఆయనను పక్కనబెట్టిన కేసీఆర్, వనమాకే టికెట్ ఇచ్చారు. గడలను కేసీఆర్ నమ్మించి మోసం చేశాడన్న ప్రచారం రాజకీయ వర్గాల్లో జరిగింది. గడల కూడా మనస్తాపానికి గురయ్యారని ఆయన సన్నిహితులు చెబుతుంటారు. ప్రస్తుతం సర్వీసులోనే ఉన్న గడల దీర్ఘకాలిక సెలవులో కొనసాగుతున్నారు.గడలకు కుల సమీకరణాలు కలిసొచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఉమ్మడి ఖమ్మం జిల్లా నుంచి ఒక్క బీసీ వ్యక్తికి కూడా అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ టికెట్ ఇవ్వలేదు. మున్నూరు కాపు సామాజిక వర్గానికి చెందిన గడలకు ఇది కలిసొచ్చే అంశంగా కనిపిస్తోంది. మరోవైపు, రాష్ట్రంలో మున్నూరు కాపు ఎమ్మెల్యే ఒక్కరే ఉన్నారు. రాష్ట్ర జనాభాలో పెద్ద సంఖ్యలో ఉన్న మున్నూరు కాపులకు ప్రాతినిథ్యం కల్పించాలను పార్టీ భావిస్తే, ఎక్కడో ఒకచోట గడలకు టికెట్ వచ్చే అవకాశం ఉంటుందని ఆయన సన్నిహితులు చెబుతున్నారు.

# ప్రాజెక్టుల అప్పగింతతో తెలంగాణకు తీవ్ర నష్టం

- తెలంగాణా హక్కులకు విఘాతం కలిగితే సహించేది లేదు
- ప్రాజెక్టుల అప్పగింతను అడ్డుకుంటాం
- కేంద్రం పునరాలోచించాలి
- ప్రాజెక్టులపై పార్లమెంట్ లో లేవనెత్తుతాం
- తెలంగాణా ప్రాజెక్టులను కే ఆర్ఎంబీకి అప్పగించడాన్ని వ్యతిరేకిస్తూ కేంద్ర జలశక్తి మంత్రి షెకావత్‌ను బీఆర్ఎస్ పార్లమెంటరీ నేత కే కేశవరావు, లోక్ సభా పక్ష నేత నామ నాగేశ్వరరావు నేతృత్వంలో కలిసి లేఖ అందజేసిన బీఆర్ ఎస్ పార్టీ ఎంపీల బృందం



**తెలంగాణ వీణ/న్యూఢిల్లీ:** కృష్ణా నదిపై ఉన్న రెండు కీలక ప్రాజెక్టులు శ్రీశైలం, నాగార్జునసాగర్ లను కాంగ్రెస్ ప్రభుత్వం కేఆర్ఎంబీకి అప్పగించడాన్ని వ్యతిరేకిస్తూ బీఆర్ఎస్ ఎంపీలు శుక్రవారం తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. శుక్రవారం ఢిల్లీలో కేంద్ర జలశక్తిశాఖ మంత్రి గజేంద్రసింగ్ షెకావత్ ను పార్టీ పార్లమెంటరీ నేత కే. కేశవరావు, లోక్ సభా పక్ష నేత నామ నాగేశ్వరరావు నేతృత్వంలో ఎంపీల బృందం కలిసింది. ఈ సందర్భంగా తమకున్న అభ్యంతరాలను తెలియజేస్తూ కేంద్ర మంత్రి కి లేఖను అందజేశారు. తెలంగాణా లోని ప్రాజెక్టులను కేఆర్ఎంబీ కి అప్పగిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో తెలంగాణ ప్రజల హక్కులకు , తెలంగాణా రాష్ట్రానికి తీవ్ర నష్టం జరుగుతుందని, రాష్ట్ర రైతాంగానికి కూడా తీవ్ర నష్టం జరుగుతుందని తెలిపారు.ఈ విషయమై పార్లమెంట్ లో చర్చకు లెవనెత్తుతామని చెప్పారు. వెంటనే దీనిని ఉపసంహరించుకోవాలని కేంద్ర మంత్రి ని కోరారు. కృష్ణా ట్రైబ్యునల్లో విచారణ పూర్తయ్యేవరకు ఇరు రాష్ట్రాలకు 50:50 పద్ధతిలో నీటి కేటాయింపులు ఉండేలా చూడాలని షెకావత్ ను కోరినట్లు ఈ సందర్భంగా నామ నాగేశ్వరరావు మీడియాకు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాలను కాపాడేందుకు పెద్ద ఎత్తున పోరాడుతామని చెప్పారు. జనవరి 27న కేంద్ర జలశక్తి శాఖ ఆధ్వర్యంలో జరిగిన ప్రత్యేక సమావేశంలో తెలంగాణా ప్రాజక్టులను కృష్ణా వాటర్ మేనేజ్మెంట్ బోర్డు కు అప్పగించాలని తీసుకున్న నిర్ణయం తెలంగాణ ప్రజలకు అమోదయోగ్యం కాదని నామ పేర్కొన్నారు. కొన్ని న్యాయబద్ధ హక్కులు కోసం పట్టుబడుతున్న తెలంగాణా ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని వ్యతిరేకిస్తున్నారని అన్నారు. ప్రభుత్వ నిర్ణయం తెలంగాణా ప్రజల అభిప్రాయాలకు విరుద్ధంగా ఉందని అన్నారు. ప్రాజెక్టులను కేఆర్ఎంబీ కి అప్పగించడానికి ఆపరేషనల్ ప్రోటోకాల్ ఖరారు చేయాలని, నీటి వాటాలు తేల్చాలని ఇప్పటికే తెలంగాణ కేంద్రానికి లేఖ రాసిందని గుర్తు చేశారు.విద్యుత్ ప్రాజక్టులను భౌగోళిక పద్ధతులు ద్వారా నియంత్రించాలని తెలంగాణా పట్టుబట్టిందని చెప్పారు. నాగార్జున సాగర్ ప్రాజెక్టుకు 264 టీఎంసీలు నీటిని సరఫరా చేసేందుకు శ్రీశైలం ప్రాజెక్టు మంజూరు చేయడం జరిగిందని, ట్రిబ్యునల్ అవార్డు ప్రకారం 830 అడుగులని పేర్కొన్నారు. దీని నుంచి సీడబ్ల్యుసీ ఆమోదించిన 34 టీఎంసీ మాత్రమే బయటి బేసిన్ కు మళ్లింపులకు పరిమితమై ఉండేలా కట్టడి చేయాలని కేంద్ర మంత్రి కి ఇచ్చిన లేఖలో పేర్కొన్నట్లు నామ చెప్పారు. తాగునీటికి వినియోగిస్తున్న జలాలను 20 శాతంగానే పరిగణలోకి తీసుకోవాలని అన్నారు.క్యారీ ఓవర్ స్టోరేజీ కి అవకాశం ఇవ్వాలని, తెలంగాణా కు కేటాయించిన నీటిని అదే సంవత్సరం కాకుండా తదుపరి సంవత్సరం లో వాడుకునే అవకాశం ఉండాలని కేంద్ర మంత్రి ని కోరినట్లు తెలిపారు. సీడబ్ల్యుసీ అనుమతి లేని పక్షంలో బయటి బేసిన్ కు జలాలు తరలించే ప్రాజెక్టులకు ఎట్టి పరిస్థితుల్లోను అనుమతులు ఇవ్వకూడదని కేంద్ర మంత్రి ని కోరినట్లు చెప్పారు. తెలంగాణ షరతులన్నింటికి ఒప్పుకుంటేనే , ఆపరేషన్ ప్రోటోకాల్ పూర్తి అయితేనే ప్రాజెక్టులను అప్పగించాలని తెలంగాణా భావిస్తుందని బోర్డు సమావేశంలో స్పష్టం చేయడం జరిగిందని తెలిపారు. ఎన్ఎస్పీ డ్యామ్ పై సీఆర్పీఎఫ్ బలగాలు అవసరం లేదని కేంద్ర మంత్రి కి అందజేసిన లేఖలో పేర్కొన్నట్లు నామ వివరించారు. ఏపీఆర్ ఏ సెక్షన్ 87 ప్రకారం జల వివాదాల ట్రిబ్యునల్ ఇచ్చిన అవార్డులకు సంబంధించి భారత ప్రభుత్వం నోటిఫై చేసిన ప్రాజెక్టులపై కే ఆర్ ఎంబీ అధికార పరిధిని కలిగి ఉంటుందని, ఇంకా తెలుగు రాష్ట్రాల మధ్య వాటాల విభజన జరగలేదని , షరతులకు లోబడి ప్రాజెక్టులను అప్పగించాలని తెలంగాణా భావిస్తుందని అన్నారు. తాము లేవనెత్తిన అంశాలను తీవ్రంగా పరిగణలోకి తీసుకుని, ఆలోచించాలని కేంద్ర మంత్రి కి స్పష్టం చేశామని కేశవరావు, నామ నాగేశ్వరరావు తెలిపారు.కేంద్ర మంత్రి ని కలిసిన బీఆర్ ఎస్ పార్టీ బృందంలో పార్టీ ఎంపీ లు జి. రంజిత్ రెడ్డి, బి. వెంకటేష్ నేత, బీ. లింగయ్య యాదవ్, ఆర్. సురేష్ రెడ్డి తదితరులున్నారు.

# హైకోర్టులో మేడిగడ్డ బ్యారేజ్‌పై విచారణ వాయిదా

**తెలంగాణ వీణ/హైదరాబాద్ :** మేడిగడ్డ బ్యారేజ్ కుంగుబాటుపై హైకోర్టులో దాఖలైన పిల్ శుక్రవారం విచారణకు వచ్చింది. సిబిఐ విచారణ జరిపించాలని కోరుతూ కాంగ్రెస్ నాయకుడు నిరంజన్ హైకోర్టులో పిల్ వేశారు. మేడిగడ్డ బ్యారేజ్ కుంగుబాటుపై వివరాలు సమర్పించాల్సిందిగా గతంలోనే తెలంగాణ సర్కార్‌ను హైకోర్టు ఆదేశించింది.కొంత సమయం కావాలని హైకోర్టును అడిషనల్ అడ్వకేట్ జనరల్ కోరగా 2 వారాల పాటు ప్రధాన న్యాయమూర్తి బెంచ్ సమయం ఇచ్చింది. ఇదే సమయంలో మేడిగడ్డ బ్యారేజ్ కుంగుబాటుపై విచారణ జరిపేందుకు సిద్ధంగా ఉన్నామని సిబిఐ కౌంటర్ దాఖలు చేసింది. వాదనలు విన్న తెలంగాణ హైకోర్టు తదుపరి విచారణను 2 వారాలకు వాయిదా వేసింది.




# హైదరాబాద్‌లో ఆపరేషన్? జార్ఖండ్

- రాష్ట్రంలో క్యాంపు - మూడు ప్రాంతాల్లో హెూటళ్లు - బలనిరూపణ వరకు ఇక్కడే మకాం



**తెలంగాణ వీణ/జార్ఖండ్:** జార్ఖండ్‌లో చంపై సోరెన్ నేతృత్వంలో ప్రభుత్వం కొలువుదీరడంతో.. క్యాంప్ పాలిటిక్స్ మొదలయ్యాయి. పది రోజుల్లో బలనిరూపణ ఉన్న నేపథ్యంలో ఎమ్మెల్యేలను కాపాడుకునేందుకు కాంగ్రెస్?, జేఎంఎం పార్టీలు తమ ప్రయత్నాలు ముమ్మరం చేశాయి. తమ పార్టీలకు చెందిన 43 మంది ఎమ్మెల్యేలను హైదరాబాద్ క్యాంప్‌నకు తరలించారు. రాంచీ నుంచి ప్రత్యేక విమానంలో బయలుదేరిన ఎమ్మెల్యేలు హైదరాబాద్ కు చేరుకున్నారు. హైదరాబాద్ చేరుకున్న ఎమ్మెల్యేలకు ఇక్కడి కాంగ్రెస్? పార్టీ నేతలు క్యాంప్ సిద్ధం చేశారు. ఈ ఆపరేషన్ బాధ్యతలను మంత్రి పొన్నం ప్రభాకర్?, ఏఐసీసీ సెక్రటరీ సంపత్‌కు అధిష్ఠానం అప్పగించింది. బేగంపేట ఎయిర్‌పోర్టుకు చేరుకున్న ఎమ్మెల్యేలు నేరుగా హెూటల్స్‌కు వెళ్లారు. ఎమ్మెల్యేలు బస చేసేందుకు మూడు హెూటళ్లను టీపీసీసీ ఆధ్వర్యంలో సిద్ధం చేశారు. గచ్చిబౌలి ఎల్లా, రామోజీ ఫిల్మ్‌సిటీతో పాటు శామీర్‌పేట్ లియోనియా హెూటల్స్ బుక్ చేసి, ఎమ్మెల్యేలను ఆ హెూటళ్లకు తరలించారు. జార్ఖండ్ మాజీ సీఎం హేమంత్ సోరెన్ అరెస్టుతో రాజకీయాలు మారిపోయాయి. మనీ లాండరింగ్ కేసులో హేమంత్ సోరెన్ జైలుకు వెళ్లడంతో జేఎంఎం సీనియర్ నేత చంపై సోరెన్ ను శాసనసభా పక్షనేతగా ఎమ్మెల్యేలు ఎన్నుకున్నారు. ఝార?ండ్ సీఎంగా చంపై సోరెన్ శుక్రవారం ప్రమాణ స్వీకారం చేశారు. ఆయనతో ప్రమాణస్వీకారం చేయించిన గవర్నర్?.. బల నిరూపణకు 10 రోజుల సమయం ఇచ్చారు. దీంతో అక్కడి రాష్ట్రంలో నెలకొన్న రాజకీయ అనిశ్చితి కారణంగా.. జేఎంఎం, కాంగ్రెస్ కూటమి ఎమ్మెల్యేలను హైదరాబాద్‌కు తరలించారు. అధికార కూటమికి సంబంధించిన ఎమ్మెల్యేలను రెండు ప్రత్యేక విమానాల్లో హైదరాబాద్ కు తరలించారు. నగరంలోని బేగంపేట ఎయిర్ పోర్టుకు చేరుకున్న ఝార?ండ్ ఎమ్మెల్యేలకు తెలంగాణ కాంగ్రెస్ ఇంఛార్జ్ దీపాదాస్ మున్షీ, రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నేతలు స్వాగతం పలికారు. ఎయిర్ పోర్ట్ నుంచి ఝార?ండ్ ఎమ్మెల్యేలను రిసార్ట్ కు తరలించారు.

## సీఎంగా చంపై సోరెన్ ప్రమాణ స్వీకారం

జార్ఖండ్ నూతన సీఎంగా చంపై సోరెన్ ప్రమాణ స్వీకారం చేశారు. రాంచీలోని రాజ్ భవన్ లో గవర్నర్ సీపీ రాధాకృష్ణన్ ఆయనతో ప్రమాణం చేయించారు. 10 రోజుల్లోగా బల నిరూపణ చేసుకోవాలని గవర్నర్ గడువు ఇచ్చారు. చంపై సోరెన్‌తో పాటు కాంగ్రెస్ ఎమ్మెల్యే అలంగీర్ ఆలం, ఆర్జేడీ ఎమ్మెల్యే సత్యానంద్ భోక్తా కూడా మంత్రులుగా ప్రమాణం చేశారు. కాగా, భూ కుంభకోణంలో మనీ లాండరింగ్ ఆరోపణలతో హేమంత్ సోరెన్ సీఎం పదవికి రాజీనామా చేయడం తెలిసిందే. మరోవైపు హేమంత్ సోరెన్‌ను ఈడీ అధికారులు ఈ కేసుకు సంబంధించి ప్రశ్నిస్తున్నారు. హేమంత్ సోరెన్ రాజీనామాతో సంకీర్ణ కూటమి తమ శాసనసభపక్ష నేతగా చంపై సోరెన్ ను ఎన్నుకుంది. దాంతో హేమంత్ సోరెన్ కుటుంబసభ్యులకు సీఎం కుర్చీ దక్కలేదు. సీనియర్ నేత, జార?ండ్ టైగర్ గా పేరుగాంచిన చంపై సోరెన్ సీఎంగా ప్రమాణం స్వీకారం చేశాక మాట్లాడుతూ.. ఎప్పటికీ హేమంత్ సోరెన్ తమ నాయకుడు అని స్పష్టం చేశారు. ఆయన ఎన్నో పథకాలను ప్రవేశపెట్టారని, ఆయన అడుగుజాడల్లో నడుచుకుంటామన్నారు. హేమంత్ సోరెన్ కు న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తామని చెప్పారు.

## హైదరాబాద్‌కు చేరిన జార్ఖండ్ రాజకీయం

రాజకీయ పరిణామాలతో ఆపరేషన్ జార?ండ్ బాధ్యతలను మంత్రి పొన్నం ప్రభాకర్, ఏఐసీసీ సెక్రటరీ సంపత్ కుమార్ కు టీపీసీసీ అప్పగించింది. అధిష్టానం ఆదేశాలతో కాంగ్రెస్ నేతలు జార?ండ్ ఎమ్మెల్యేలను హైదరాబాద్‌కు రప్పించారు. గురువారం రాత్రి జేఎంఎం నేతృత్వంలోని అధికార కూటమి ఎమ్మెల్యేలు రెండు ప్రత్యేక విమానాలలో హైదారబాద్ కు రావాల్సి ఉంది. అయితే పొగ మంచు కారణంగా.. శుక్రవారం నాడు ఎమ్మెల్యేలను హైదరాబాద్ తరలించారు. బేగంపేట ఎయిర్ పోర్టుకు చేరుకున్న జార?ండ్ అధికార కూటమి ఎమ్మెల్యేలను రిసార్ట్ లకు తరలించారు. మొత్తం 43 మంది ఎమ్మెల్యేలు నగరానికి తరలించి వారికి ఏర్పాట్లు చేశారు. జార?ండ్‌లో ఇండియా కూటమి ప్రభుత్వం అధికారంలో ఉంది. అత్యధికంగా 26 గెలుపొందిన జేఎంఎం ఆధ్వర్యంలో కాంగ్రెస్ (16), ఎన్‌సీపీ (1), సీపీఐ ఎంఎల్ (1), ఆర్జేడీ (1) ప్రభుత్వం కొనసాగుతోంది. జార?ండ్ లో మొత్తం 81అసెంబ్లీ స్థానాలున్నాయి. ఇందులో ఒక స్థానం ఖాళీగా ఉంది. బలనిరూపణ కోసం 41 సీట్లు అవసరం. ఇండియా కూటమికి 45 మంది ఎమ్మెల్యేలున్నారు. ఇక్కడ బీజేపీ 25మంది ఎమ్మెల్యేలను కలిగి ఉంది. కాగా, బల నిరూపణకు 10 రోజుల సమయం ఉండటంతో ఇండియా కూటమి పక్షాలకు సంబంధించిన ఎమ్మెల్యేలంతా పది రోజుల పాటు ఇక్కడే ఉంటారని తెలుస్తోంది. వీళ్ల కోఆర్డినేషన్ బాధ్యతను రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఏఐసీసీ సెక్రటరీ సంపత్ కుమార్‌కు అప్పగించింది కాంగ్రెస్ అధినాయకత్వం అప్పగించడంతో.. ఏర్పాట్లు చేశారు.

## ఉర్దూ మీడియం స్కూల్‌ను సందర్శించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి



**తెలంగాణ వీణ/ఉప్పల్:** ఉప్పల్ నియోజకవర్గ0 రామాంతపూర్ డివిజన్‌లోని ఇంద్రానగర్ ఉర్దూ మీడియం స్కూల్ ను సందర్శించి స్కూల్ పిల్లలతో కలిసి మధ్యహ్న భోజనం చేసినా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, స్కూల్ లో తరగతి గదులు భోజన వసతులను పరిశిలించి అధ్యాపకులతో మాట్లాడి స్కూల్ కి సంబందించి ఏటువంటి ఇబ్బందులు ఉన్న తమ దృష్టికి తిసుకొస్తే తక్షణమే సహయ సహకారాలు అందిస్తామనీ ఎమ్మెల్యే అన్నారు. బిఆర్ఎస్ నాయకులు గంథంనాగేశ్వరావు, సాలార్, శ్రీకాంత్ గౌడ్,బోసాని పవన్ , సురం శంకర్ , మారుతి , లడ్డు ,అద్విత్,రామకృష్ణ , మజీద్ పెద్దలు పాల్గోన్నారు.

## విఎన్ఆర్ గార్డెన్‌లో విజయోత్సవ సభ: ఎమ్మెల్యే బండారి



**తెలంగాణ వీణ/ఉప్పల్:** తేది:- 04-02-2024 ఆదివారం ఉదయం 9 గంటలకు మల్లాపూర్ వి ఎన్ ఆర్ గార్డెన్ హాల్ -1లో ఉప్పల్ నియోజకవర్గ విజయోత్సవ సభ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సభకు డి ఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి వస్తున్నారు. ఈ సభకు పెద్ద ఎత్తున హాజరు రావాల్సిందిగా కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, డివిజన్ ప్రెసిడెంట్లు ,ప్రధాన కార్యదర్శులు ,యువజన విభాగాల అధ్యక్షులు, మహిళ నాయకులు, ఉద్యమ నాయకులు యువత,ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులు ,కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున వచ్చి విజయోత్సవ సభ ను విజయవంతం చేయాలని అన్నారు.

## 4న రాష్ట్ర మంత్రి వర్గ సమావేశం

**- 8 నుంచి అసెంబ్లీ సమావేశాలు**

**తెలంగాణ వీణ/హైదరాబాద్:** రాష్ట్ర మంత్రివర్గ సమావేశం ఈ నెల 4వ తేదీన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరగనుంది. సచివాలయంలో సాయంత్రం ఐదు గంటలకు ప్రారంభం కానుంది. ఈ మేరకు శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతాకుమారి ఉత్తర్వులు జారీ చేశారు. పార్లమెంట్ ఎన్నికలు శరవేగంగా వస్తున్న నేపథ్యంలో పలు కీలక నిర్ణయాలకు మంత్రివర్గం ఆమోద ముద్ర వేయనుంది. ఇక 8వ తేదీ నుంచి అసెంబ్లీ సమావేశాలను నిర్వహించే అవకాశముందని తెలుస్తోంది. ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం మధ్యంతర బడ్జెట్ పై పార్లమెంట్ సమావేశాలు కూడా నిర్వహిస్తోంది. ఈ నెల మూడవ వారం తరువాత పార్లమెంట్ ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదలయ్యే అవకాశముందని తెలుస్తోంది. ఈ నేపథ్యంలో కేంద్రం మధ్యంతర బడ్జెట్ ను ప్రవేశపెట్టింది. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం కూడా పూర్తి స్థాయి బడ్జెట్ కాకుండా ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్ ను ప్రవేశపెట్టనుందని తెలుస్తోంది. ఈ నేపథ్యంలో 10న బడ్జెట్ ను ప్రవేశపెట్టి, 12వ తేదీ నుంచి వరసగా ఐదు రోజుల పాటు అసెంబ్లీ సమావేశాలను నిర్వహించనుందని సమాచారం. కాగా పా కేంద్రం పూర్తి స్థాయి వార్షిక బడ్జెట్ ప్రవేశపెట్టిన తరువాత కేంద్రం నుంచి విడుదలయ్యే గ్రాంటులు, రాష్ట్ర ప్రభుత్వ పథకాలకు కేంద్రం ఇచ్చే విధులు, రాష్ట్రాలకు ఇచ్చే పన్నులను పరిగణలోకి తీసుకుని రాష్ట్ర ప్రభుత్వ కూడా పూర్తిస్థాయి వార్షిక బడ్జెట్‌ను ప్రవేశపెట్టనుందని తెలుస్తోంది.

## ఆర్‌టిసిని ముంచిన నిందితుడి అరెస్ట్

**తెలంగాణ వీణ/హైదరాబాద్:** తెలంగాణ ఆర్‌టిసిలో ప్రకటనల కాంట్రాక్ట్ తీసుకున్న వ్యక్తి వాటికి సంబంధించిన డబ్బులు కట్టకుండా ముంచడంతో హైదరాబాద్ సిసిఎస్ పోలీసులు అరెస్టు చేశారు. ఖమ్మం జిల్లాకు చెందిన వడ్డాను సునీల్ కుత్బుల్లాపూర్, చింతల్‌లో ఉంటున్నాడు. గో రూరల్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ పేరుతో యాడ్ ఏజెన్సీని ఏర్పాటు చేశాడు.దీని తరపున హైదరాబాద్, సికింద్రాబాద్ ఏరియాలోని ఆర్‌టిసిలో ప్రకటనల కోసం కాంట్రాక్ట్ తీసుకున్నాడు. వీటి ద్వారా సునీల్ ఆర్‌టిసికి హైదరాబాద్ రీజియన్‌లో రూ.10,74,89,006, సికింద్రాబాద్ రీజియన్‌లో రూ.10,97,38,389 బకాయి పడ్డాడు. ఆర్‌టిసి అధికారులు ఎన్నిసార్లు నోటీసులు పంపించినా కూడా నిందితుడు స్పందించకపోవడంతో హైదరాబాద్ సిసిఎస్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేసి నిందితుడిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు.

# జాతీయ స్థాయి కుల గణనను డిమాండ్ చేస్తూ జాయింట్ ప్రెస్ కాన్ఫరెన్స్

**తెలంగాణ వీణ/ఓయూ:** కుల గణన కోసం తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని ప్రశంసిస్తూ, జాతీయ స్థాయి కుల గణనను డిమాండ్ చేస్తూ జాయింట్ ప్రెస్ కాన్ఫరెన్స్. ఇటీవల తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు తెలంగాణలో కులగనణ చేసి సంపూర్ణ సామాజిక న్యాయం అందిస్తామని చెప్పిన నిర్ణయాన్ని స్వాగతిస్తూ అదేవిధంగా కేంద్రంలో వున్న బిజెపి ప్రభుత్వం వెంటనే జనగణనలో కుల గణన చేపట్టాలని డిమాండ్ చేస్తూ ఓయూ మరియు హైదరాబాద్ కేంద్ర విశ్వవిద్యాలయల సంయుక్త విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఆర్ట్స్ కళాశాల ముందు జన గణనలో కులగనణ చేయాలని, కేంద్రంలో ఓబీసీ జనగణన పై ఎటువంటి నిర్ణయం తీసుకొని బిజెపి పార్టీని రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో ఓడించాలని నినాదాలు చేస్తూ అనంతరం ర్యాలీగా వెళ్లి ఆర్ట్స్ కళాశాల న్యూ సెమినార్ హాల్లో మీడియా సమావేశం నిర్వహించారు. తెలంగాణ ప్రభుత్వం ఇటీవల తీసుకున్న నిర్ణయాన్ని అభినందించారు. అట్టడుగు వర్గాల సాధికారత కోసం సమర్థవంతమైన ప్రజా విధానాలను, సంక్షేమ పథకాలను రూపొందించి సంపూర్ణ సామాజిక న్యాయం సాధించే అవకాశం ఉందని ఈ సందర్భంగా విద్యార్థి సంఘాల నాయకులు తెలిపారు. ఈ మీడియా సమావేశానికి విశిష్ట అతిథులుగా ఓయూ ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సిహెచ్.గణేష్, జాతీయ %వాదీజ% హక్కుల పరిరక్షణ వేదిక అధ్యక్షుడు ఆళ్ల రామకృష్ణ హాజరై మీడియా సమావేశంలో ప్రసంగించారు ఈ సందర్భంగా ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ చింత గణేష్ మాట్లాడుతూ అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం సంక్షేమ పథకాలు ప్రభుత్వ విధానాలు రూపొందించడంలో కుల గణన యొక్క ప్రాముఖ్యతను తెలియజేశారు. అదేవిధంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకున్న చారిత్రాత్మక నిర్ణయాన్ని వారు అన్నారు అదేవిధంగా ఆళ్ల రామకృష్ణ మాట్లాడుతూ కులగణనపై నిత్యం వివిధ వేదికలపై మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కులగనణ కై కృషిచేసిన రాహుల్ కృతజ్ఞతలు తెలిపారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న కులగనగా నిర్ణయాన్ని అనుసరించాలని, ఒబిసిలు మరియు ఇతర అణగారిన వర్గాల సంక్షేమం కోసం జాతీయ స్థాయి కుల గణనను నిర్వహించాలని డిమాండ్ చేశారు.కేంద్ర విద్యాసంస్థలు మరియు కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలలో ఓబీసీ రిజర్వేషన్లను పెంచాలని అఖిల భారత ఓ బి సి విద్యార్థుల సంఘం (ఏ ఐ ఒ బి సీ యస్ ఏ ) జాతీయ అధ్యక్షుడు జీ. కిరణ్ కుమార్ కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. కుల గణన ఫలితాల ఆధారంగా ఈ సర్దుబాట్లు చేయాల్సిన అవసరాన్ని ఆయన నొక్కిచెప్పారు మరియు ఓబీసీలకు ఫెలోషిప్‌లను 10,000 స్లాట్‌లకు పెంచాలని ప్రతిపాదించారు.అన్ని జిల్లాల్లో ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ గురుకుల భవనాలను ఏర్పాటు చేసేందుకు తెలంగాణ ముఖ్యమంత్రి తీసుకున్న నిర్ణయం పట్ల ఏఐఎస్ఎఫ్ ఓయూ కార్యదర్శి సత్య నెల్లి అభినందనలు తెలిపారు. తెలంగాణ కుల గణన ఆధారంగా స్థానిక ప్రభుత్వాల్లో రిజర్వేషన్ల పెంపు నిర్ణయాన్ని స్వాగతించారు.ఈ మీడియా సమావేశంలో కిరణ్ కుమార్ (జాతీయ అధ్యక్షుడు, ఆల్ ఇండియా ఓబీసీ స్టూడెంట్స్ అసోసియేషన్), సత్య నెల్లి (కార్యదర్శి, ఏ ఐ యస్ ఎఫ్ ), లెనిన్ (అధ్యక్షులు ఏ ఐ యస్ ఎఫ్) దివ్య రాయ్ (నేషనల్ ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యుడు, ఏ ఐ యస్ ఎఫ్ ), రవి నాయక్ ( కార్యదర్శి, యస్ ఎఫ్ ఐ ) ఆంజనేయులు (అధ్యక్షులు ఎస్ ఎఫ్ ఐ ), వికాస్ యాదవ్ (%వాఖ% ఓయూ వర్కింగ్ ప్రెసిడెంట్, యన్ ఎస్ యూ ఐ), శేషివర్ధన్ (ప్రెసిడెంట్, ఏ ఎస్ ఏ), నామా సైదులు (ప్రెసిడెంట్, ఏ ఎమ్ యస్ ఏ), శశివర్ధన్ (ప్రెసిడెంట్, ఎస్ ఏ), మరియు అవార్డ్స్ స్టూడెంట్స్ యూనియన్ నాయకులు వివిధ విద్యార్థి సంఘాల నాయకులు, ప్రతినిధులు పాల్గొన్నారు.



# కొత్తగూడెంలో మద్యం సిండికేట్ మాయ!

**- వైన్ షాపుల నుండి అక్రమంగా బెల్ట్ షాపులకు తరలింపు**

**- గల్లీ గల్లీకి బెల్ట్ దుకాణం**

**- మద్యం ప్రియుల జేబులకు చిల్లు**

**- పట్టించుకోని అధికారులు**

**తెలంగాణ వీణ/భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో మద్యం సిండికేట్ పై గత కొద్ది రోజులుగా రకరకాలుగా ప్రచారం జరగడం చర్చనీయాంశంగా మారింది. వైన్ షాపులన్నీ సిండికేట్ గా మారి బెల్టు దుకాణాలకు అక్రమంగా మద్యం తరలిస్తున్నారని ఆరోపణలు విమర్శలు వెలువెత్తుతున్నాయి. కొన్ని బ్రాండ్లు వైన్ షాపులో దొరకనవి బెల్ట్ షాపుల్లో దొరుకుతున్న పరిస్థితి నెలకొంది. ఈ బ్రాండ్ల మద్యంను బెల్ట్ షాపుల నిర్వాహకులు అధిక ధరలకు విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్న దారుణ పరిస్థితి నెలకొంది. బెల్ట్ షాపులను వైన్



షాప్ ల వారే ప్రోత్సహిస్తున్నారని ప్రచారం జరుగుతుంది. బెల్ట్ షాపుల వల్ల ప్రజలకు అసౌకర్యం కలుగుతుంది. దీంతో కొందరు జిల్లావ్యాప్తంగా బెల్ట్ షాపులు లేకుండా నిర్మూలించాలని డిమాండ్ చేస్తున్నారు. ఏది ఏమైనప్పటికీ మద్యం సిండికేట్ పేరు తెరపై కొచ్చి చర్చకు దారి తీయడం గమనార్హం.

### సిండికేట్ వ్యవస్థ లేకుండా చూడాలి...

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో మద్యం సిండికేట్ వ్యవస్థ లేకుండా చూడాలని తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థి యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోట శివ శంకర్ డిమాండ్ చేశారు. మద్యం సిండికేట్ ద్వారా కొంతమంది జేబులు నింపుకుంటున్నారని ఆరోపించారు. ఇది చాలా బాధాకరమన్నారు. సిండికేట్ వల్ల మద్యం ప్రియుల జేబులకు చిల్లు పడుతుందని పేర్కొన్నారు. ఒక ఎర్ర పార్టీ మద్యం సిండికేట్ కి లక్షల్లో డబ్బులు డిమాండ్ చేయడం విచారకరమన్నారు. బెల్ట్ షాపులు నడవకుండా సిండికేట్ లేకుండా ఎక్సైజ్ శాఖ అధికారుల చర్యలు తీసుకోవాలని కోట శివశంకర్ డిమాండ్ చేశారు.

# పేద ప్రజలకు ఉపాధి హామీ గొప్ప వరం లాంటిది

**- గ్రామీణ ప్రాంతాల ప్రజల జీవన ప్రమాణాలు పెంచింది -18 సంవత్సరాలు పూర్తి చేసుకుని 19వ సంవత్సరంలోకి అడుగులు - ఘనంగా ఆవిర్భావ వేడుకలు నిర్వహించిన పంచాయతీ రాజ్ శాఖ**

**తెలంగాణ వీణ/హైదరాబాద్:** గ్రామీణ ప్రాంతాలలోని నిరుపేద కూలీల బ్రతుకులకు భద్రత కల్పించడం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం ప్రధాన లక్ష్యమని పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్లు రవిందర్, జాన్ వెస్లీ తెలిపారు. నైపుణ్యము లేని పనులను చేయడానికి ముందుకు వచ్చే ప్రతి కూలి కుటుంబానికి ఏడాదిలో కనీసం 100 రోజుల పని దినాలు కల్పిస్తామని, పని కల్పించలేకపోతే నిరుద్యోగభృతి చెల్లించడం, పనిచేసే చోట తగిన సౌకర్యాలు ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం 18 సంవత్సరాలు పూర్తి చేసుకుని 19వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా ఆశాఖ అధికారులు, ప్రభుత్వానికి, కూలీలకు శుభాకాంక్షలు తెలిపారు.రాష్ట్ర కార్యాలయంలో శుక్రవారం ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఈ పథకం ప్రారంభించక ముందు నిరుపేద కూలీలకు కనీస వేతనము రాక ఆడ, మగ కూలీలకు వేతనములో తేడా చూపిస్తూ రూ. 20 నుండి రూ. 25లు రోజువారి కూలిగా పొందే వారని పేర్కొన్నారు. ఒక పక్క శ్రమ దోపిడి వ్యవసాయ



కూలి దొరకని సమయములో చేద్దామంటే పనులు లేక, ఒక్క పనికే అందరూ ఎగబడి తక్కువ కూలికి పని చేసే వారన్నారు. ఈచట్టం అమలుల్లోకి వచ్చిన తరువాత ప్రతి పల్లెలో వేసవికాలం కూలీ దొరకడం ఆడ,మగ కూలీలకు సమానవేతనం చెల్లించడం, చేసిన పనికి 15 రోజుల్లో వేతనాలు చెల్లిస్తున్నట్లు తెలిపారు.ఈపథకం గ్రామాల్లో ఒక పండగలా సాగిందని, దీని ప్రభావంతో శ్రమదోపిడీ తగ్గి కూలీ పనులకు వేతనాలు పెరిగినట్లు వెల్లడించారు. ఈ పరిణామం పేదవారి జీవితాలకు భరోసా నింపడంతో పాటు ఆత్మగౌరవాన్ని పెంచిందన్నారు. తిండిఖర్చులకు, పిల్లల చదువులకు, ఆరోగ్యానికి ఇతర అవసరాలకు పైసలు రావడం ఇతర ఆపదలకు అప్పు పుట్టడంతో నిరుపేద కూలీలకు భద్రతను కల్పించిందని పేర్కొన్నారు. ఉన్నచోట కూలీ దొరకడం కూడా ప్రభుత్వం కల్పించడం కలలో కూడా ప్రజలు ఊహించలేదని, ఉపాధి హామీ చట్టం పేదల వారి పాలిట వరంగా మారిందన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు జాయింట్ కమిషనర్లు శేషుకుమార్, నర్సింహులు, శ్రీనివాసులు, స్వామి, మురళీధర్, క్రిష్ణమూర్తి, అంజనేయులు, అబేద్‌ఖాన్, నరేష్, శ్రీనివాస్, రఘువీర్, మౌనిక, శాంతి తదితరులు పాల్గొన్నారు.

## హెల్త్‌కేర్ రంగంలోని స్టార్టప్‌లకు టీ హబ్ ప్రోత్సాహం

**తెలంగాణ వీణ/హైదరాబాద్:** హెల్త్‌కేర్ రంగంలోని స్టార్టప్‌లకు ప్రోత్సాహించేందుకు టీ హబ్, ఆవిష్కరణ ఇంక్యుబేటర్‌లు కలిసి పని చేయనున్నాయి. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో వైద్య,ఆరోగ్యం రంగంలోనూ సరికొత్త ఆవిష్కరణలను చేసేలా ఔత్సాహిక స్టార్టప్ వ్యవస్థాపకులకు మద్దతు ఇచ్చేందుకు టీహబ్‌తో నైపర్ హైదరాబాద్ విద్యా సంస్థలోని ఆవిష్కరణ్ ఇంక్యుబేటర్‌తో కలిసి పనిచేస్తోంది.కార్యక్రమంలో భాగంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మెషిన్ లర్నింగ్, సాస్ డిజిటల్ హెల్త్ ప్లాట్‌ఫామ్స్, హెల్త్‌కేర్, ఫార్మా, బయోటెక్నాలజీ వంటి అంశాలపై స్టార్టప్‌లను ప్రోత్సహించనున్నామని టీ హబ్ ప్రతినిధి తెలిపారు. ఫిబ్రవరి 15వ తేదీ లోగా ఈ కింది లింకు ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.





## కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకటరావును పారిశుధ్య కార్మికులను సన్మానించిన భగవద్గీత గంగాధర శాస్త్రి



**తెలంగాణ వీణ/మేడ్చల్ జిల్లా ప్రతినిధి:** ప్రతిరోజు ఉదయం లేవగానే రోడ్లపైన మనకోసం చెత్త చదరాన్ని ఉడుస్తూ మనకు ఎలాంటి ఇబ్బందులు కలగాకుండా చూస్తున్నటువంటి జిహెచ్ఎంసి అధికారులను, వారి సిబ్బందిని, రామంతపూర్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకటరావు ని భగవద్గీత గంగాధర శాస్త్రి సన్మానించారు. చదువుకున్న ప్రతివారు నిరక్షరాస్యులుగా, బాధ్యత బాధ్యతరహితంగా, సంస్కారహీనంగా ప్రవర్తిస్తూ తిని వదిలేసిన వ్యర్థ పదార్థాలను, చెత్తను రోడ్లపై మూటలు కట్టి పడేసి వెళ్లిపోవడాన్ని మున్సిపల్ అధికారులు సీరియస్ గా తీసుకొని సీసీ కెమెరాలు ద్వారా వారిని గమనించి వారిని కఠినంగా శిక్షించాలని గంగాధర శాస్త్రి అన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోకపోతే రోగాలు ప్రబలుతాయని తెలిసిన ప్రజలు నిర్లక్ష్యంగా వ్యవహరించడం పై గంగాధర శాస్త్రి ఆవేదన వ్యక్తం చేశారు. దశాబ్ద కాలంగా తమ కాలనీలో చుట్టుపక్కల వాళ్ళు వ్యర్థపదార్థాలను తమ ఇంటి పక్కనే పడడం వల్ల ఈగలు దోమలతో తాము తరచు అనారోగ్యానికి గురవుతున్నామని ఆయన అన్నారు. ఈ విషయంలో ఎన్నిసార్లు అవగాహన కల్పించాలని ప్రయత్నించిన ఫలితం లేకపోయిందని ఆయన అన్నారు. దేవాలయ పరిసరాలను కూడా ప్రజలు శుభ్రంగా ఉంచడం లేదని, వ్యర్థ పదార్థాలను మున్సిపల్ వారు ఇంటింటికి పంపించే వాహనాలకు అందించాలని కనీస జ్ఞానం కూడా లేని సమాజంలో బతకాల్సి రావడం దురదృష్టకరమని గంగాధర శాస్త్రి అన్నారు. ఈ సమస్యను పరిష్కరించేందుకు ముందుకు వచ్చిన బిజెపి కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకటరావు ని, మున్సిపల్ అధికారులు, సుదర్శన్ ని, బాబురావు, తదితర జిహెచ్ఎంసి అధికారులను సన్మానించి కృతజ్ఞత అభినందనలు తెలియజేస్తూ సత్కరించారు.

## కల్వర్టు నిర్మాణంతో స్థానికులకు ఉపశమనం

**- ఎమ్మెల్యే అరెకే పూడి గాంధీ**



**తెలంగాణ వీణ/కూకట్ పల్లి:** వివేకానంద నగర్ డివిజన్ పరిధిలోని వడ్డేపల్లి ఎన్ క్లేవ్ వద్ద 90 తొంబై లక్షల రూపాయల అంచనావ్యయం తో చేపడుతున్న, వడ్డేపల్లి ఎన్ క్లేవ్ నుండి మాధవరం నగర్ కాలనీ హై టెన్షన్ లైన్ కింద నాల మీద నిర్మిస్తున్న కల్వర్టు నిర్మాణ పనులను, జి హెచ్ ఎం సి ఇంజనీరింగ్ అధికారులు, కార్పొరేటర్ రోజాదేవి రంగరావు తో కలిసి పరిశీలించిన ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ,ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ, ఎన్నో ఏండ్ల సమస్య నేటి తో తీరనుందని, వడ్డేపల్లి ఎనక్లేవ్ నుండి మాధవరం నగర్ కాలనీ హై టెన్షన్ లైన్ కింద నాల మీద కల్వర్టు నిర్మాణ పనులతో ఇక్కడి ప్రాంత ప్రజలకు, కాలనీ వాసులకు ఎంతో ఉపశమనం కలుగుతుందని ప్రయాణ దూరం, సమయం ,ఇంధనం ఆదా అవుతుందని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు.కల్వర్ట్ నిర్మాణం పనులను త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో కి తీసుకురావాలని, కల్వర్టు పనులు నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని ,నాణ్యత విషయంలో ఎక్కడ రాజి పడకూడదని , ప్రజలకు ట్రాఫిక్ రహిత ,సుఖవంతమైన ,మెరుగైన రవాణా సౌకర్యం కొరకు శాయ శక్తుల కృషి చేస్తానని,అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానని, అన్ని రకాల మౌలిక వసతుల తో, అన్ని హంగులతో, సకల సౌకర్యాలతో సుందర శోభిత వనాలుగా తీర్చిదిద్దుతామని ఎమ్మెల్యే గాంధీ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జి హెచ్ ఎం సి అధికారులు ఏ ఈ ఆశా, వర్క్ ఇన్స్పెక్టర్ గురువా రెడ్డి, మాజీ కార్పొరేటర్ మాధవరం రంగరావు, వివేకానంద నగర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సంజీవ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ నాయకులు రమణారెడ్డి,శ్రీనివాస్, మోజేశ్, వెంకట్ రెడ్డి,చంద్రమోహన్ సాగర్ ,జగదీష్, మరియు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## పద్మశ్రీ గ్రహీత కేతావత్ సోమ్లా నాయక్‌ను ఘనంగా సన్మానించిన డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి



**తెలంగాణ వీణ/ఓయూ:** లంబాడి జాతిని జాగృత పరిచి వారిని విద్య, ఆధ్యాత్మికం వైపు మళ్లించేందుకు పద్మశ్రీ గ్రహీత కేతావత్ సోమ్లాల్ నాయక్ చేసిన కృషి ఎంతో గొప్పదని నగర డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి పేర్కొన్నారు. సాహిత్యంలో ఇటీవల జానపద కళాకారుడైన కేతావత్ సోమ్లాల్ నాయక్ కు పద్మశ్రీ అవార్డు వచ్చిన సందర్భంగా నగరంలో ని ఆయన నివాసంలో నగర డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర కార్మిక విభాగం అధ్యక్షులు మోతె శోభన్ రెడ్డి దంపతులు ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి, కార్మిక విభాగం విఆర్ఎస్ అధ్యక్షులు మోతే శోభన్ రెడ్డి మాట్లాడుతూ పద్మశ్రీ సోమ్లా నాయక్‌ను సన్మానించుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఆయన లంబాడీల కోసం చేసిన కృషి పట్టుదల ఎంతోమందికి స్ఫూర్తిదాయకమన్నారు. పద్మశ్రీ అవార్డు గ్రహీత సోమ్లా నాయక్ మాట్లాడుతూ తమ జాతిని ఆధ్యాత్మికం వైపు మళ్లించేందుకు లంబాడి భాషలో భగవద్గీతను రాయడం జరిగిందన్నారు. భగవంతుడు శ్రీకృష్ణుడు చెప్పిన ధర్మం జీవన విధానం గీతా బోధనలను బంజారాలకు అందజేసేందుకు లంబాడి భాషలో పుస్తకాలను రాయడం జరిగిందన్నారు. తన కృషిని భారత ప్రభుత్వం గుర్తించి పద్మశ్రీ ఇవ్వడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. కృషి పట్టుదల ఉంటే ఏదైనా సాధ్యమని గుర్తు చేశారు. టిఆర్ఎస్ నాయకులు సంజయ్ జైన్ తో పాటు పలువురు పాల్గొన్నారు.

## ఉపాధి, ఉద్యోగ కల్పనకు పెద్దపీట వేయడం శుభపరిణామం: ఎంపీపీ వైయస్సార్

- కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు కేటాయింపులు
- పన్నుల్లో వాటా కింద రాష్ట్రానికి రూ.25,639 కోట్లు
- 15వ ఆర్థిక సంఘం గ్రాంటు రూ.3,200 కోట్లు
- రాష్ట్రంలో రైల్వేపై పెట్టుబడులు గణనీయంగా పెరిగాయి



**తెలంగాణ వీణ/ఉప్పల్:** రాష్ట్రానికి బడ్జెట్ కేటాయింపులు సహకరించిన ఆర్థిక మంత్రి నిర్మల సీతా రామన్ గారికి,కేంద్ర పర్యటక శాఖ మంత్రివర్యులు జి కిషన్ రెడ్డి గారికి ప్రత్యేక కృతజ్ఞతలు,మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ మండల్ ప్రజా పరిషత్ కార్యాలయంలో రాష్ట్ర ఎంపీపీల ఫోరం అధ్యక్షులు ఘట్కేసర్ మండల ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి నిన్న జరిగినటువంటి బడ్జెట్ సమావేశంపై పత్రిక విలేకరులతో మాట్లాడుతూ భారతదేశ ప్రధాని నరేంద్ర మోడీ సారథ్యంలో కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు కేటాయింపులు రాష్ట్రానికి అనుకూలంగా ఉన్నాయని కేంద్ర పన్నుల్లో వాటా కింద రాష్ట్రానికి రూ.25,639 కోట్లు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2023-24)లో పన్నుల వాటా కింద తెలంగాణకు రూ.23,400 కోట్లు కేటాయించారని. ఈసారి మరో రూ.2,239 కోట్లను కేంద్ర ప్రభుత్వం పెంచిందన్నారు.ఇక కేంద్ర ప్రాయోజిత పథకాల కింద రాష్ట్రానికి రూ.19,760.59 కోట్లు.15వ ఆర్థిక సంఘం సిఫారసుల మేరకు స్థానిక సంస్థల గ్రాంటు కింద రాష్ట్రానికి మరో రూ.3,200 కోట్లులను కేటాయించారని. తెలంగాణలో రైల్వే మౌలిక సదుపాయాలు, భద్రత ప్రాజెక్టుల కోసం రూ. 5071 కోట్లు. 2021-22 బడ్జెట్‌లో రూ. 2420 కోట్లు కేటాయించగా. ఇప్పుడు దానిని రెండు రెట్లు పెంచినట్లు తెలిపారు.2024- 25 ఆర్థిక ఏడాదికి సంబంధించిన బడ్జెట్ 109 శాతం పెరిగి రూ. 5071 కోట్లకు చేరినట్లు తెలిపారు. తెలంగాణలో 100 శాతం విద్యుదీకరణ పూర్తయినట్లు తెలిపారు.రాష్ట్రంలో రైల్వేపై పెట్టుబడులు గణనీయంగా పెరిగాయన్నారు. కాజీపేట కోచ్ ఫ్యాక్టరీకి పీఎం శంకుస్థాపన చేసినట్లు వెల్లడించారు. తెలంగాణకు బడ్జెట్ కేటాయింపులు సహకరించిన ఆర్థిక మంత్రి నిర్మల సీతా రామన్‌కి మరియు కేంద్ర పర్యటక శాఖ మంత్రి జి,కిషన్ రెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించాలి: డిఇఓ విజయ కుమారి






**తెలంగాణ వీణ/కూకట్ పల్లి:** మేడ్చల్ జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో పదవ తరగతికి బోధించే ప్రభుత్వ పాఠశాలల గణిత ఉపాధ్యాయులకు శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేయటం జరిగింది, కూకట్ పల్లి స్థానిక పిఎన్ఎం పాఠశాల లో గల వివేకానంద సేవా సమితి ఆడిటోరియంలో, జిల్లా లో పదవ తరగతికి బోధించే ప్రభుత్వ పాఠశాలల గణిత ఉపాధ్యాయులకు శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేసిన సందర్భంగా. ఈ కార్యక్రమానికి జిల్లా విద్యాశాఖ అధికారి విజయ కుమారి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ, పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు సమీపిస్తున్న దృష్ట్యా ,విద్యార్థులు క్లిష్టంగా భావించే గణితం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి ఉపాధ్యాయులు విద్యార్థులకు ఉన్న భయాన్ని పోగొట్టి, గణితం పట్ల ఆసక్తి పెంపొందించే విధంగా గణితంలోని మెళకువలు నేర్పిస్తూ, ఉన్న తక్కువ సమయంలో విద్యార్థులను పరీక్షలకు సంసిద్ధుల్ని చేస్తు ఒక కార్యాచరణ ప్రణాళిక రూపొందించుకొని ముందుకెళుతూ, ఈ విద్యాసంవత్సరం లో అత్యుత్తమ ఫలితాలు సాధించాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఉదయం గణిత స్టేట్ రిసోర్స్ పర్సన్ మరియు పాఠ్యపుస్తక రచయిత పడాల సురేష్ కుమార్ గణిత ఉపాధ్యాయులకు పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు గణితంలో విద్యార్థులను ఎలా సన్నద్ధం చేయాలి అనే అంశంపై చక్కటి ఓరియెంటేషన్ ఇవ్వడం జరిగింది. అదే విధంగా మధ్యాహ్నం తెలుగు స్టేట్ రిసోర్స్ పర్సన్ భాను ప్రకాష్, తెలుగు బాషోపాధ్యాయులకు కూడా ఓరియెంటేషన్ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా పరీక్షల విభాగం సెక్రెటరీ సురేష్, ఎంఇఓ ఆంజనేయులు, ఏఎంఓ రవీందర్ రాజు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## దాదాస్ మల్టీ కుషన్ రెస్టారెంట్‌ను ప్రారంభించిన ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి

**తెలంగాణ వీణ/ఉప్పల్:** మేడ్చల్ జిల్లా పోచారం మున్సిపల్ సంస్కృతి టౌన్షిప్ ఇన్ఫోసిస్ పరిధిలోని శంకర్ దాదాస్ ఆధ్వర్యంలో హోటల్ దాదాస్ రెస్టారెంట్ నూ బిజెపి రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు సీనియర్ నాయకులు కొంపల్లి మోహన్ రెడ్డి మేడ్చల్ ఎమ్మెల్యే కంటెస్టెంట్, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఘట్కేసర్ మండల ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించి రిబ్బన్ కత్తిరించి హోటల్లో ప్రారంభించారు ఈ కార్యక్రమంలో జిల్లా యువమోర్చా అధ్యక్షులు పవన్ రెడ్డి హరీష్ యాదవ్ మాజీ వార్డు సభ్యులు మల్లేష్, యువ మోర్చా ఉపాధ్యక్షులు శివనాయక్, పోచారం బిజెపి ప్రధాన కార్యదర్శి గుండె నరేష్, సీనియర్ నాయకులు సత్యనారాయణ రెడ్డి, బాబు కుమార్, పవన్, జానీ, తదితరులు పాల్గొన్నారు.



## హైదరాబాద్‌లో ఎపి పోలీసుల గంజాయి స్మగ్లింగ్...






**తెలంగాణ వీణ/బాచుపల్లి:** బాచుపల్లిలో గంజాయి అమ్మడానికి ఇద్దరు వ్యక్తులు ప్రయత్నిస్తున్నట్లు సమాచారం అందుకున్న ఎస్ ఓ టీ బాలానగర్ పోలీసులు ఏపీ39 క్యూహెచ్ 1763 మారుతి ఎకో వాహనాన్ని పట్టుకుని పరిశీలించగా 22 కేజీల గంజాయి, 11 పాకెట్స్‌లో లభించింది.గంజాయి విలువ 8 లక్షలు. వాహనంలో ఉన్న వ్యక్తులను విచారించగా కాకినాడలోని 3వ బెటాలియన్ ఏపీఎస్పీకి చెందిన ఒక హెడ్ కానిస్టేబుల్, ఒక కానిస్టేబుల్ అని తెలిసింది. వీరు గంజాయి స్మగ్లింగ్‌లో పెద్ద మొత్తంలో డబ్బు సంపాదించవచ్చు అనే ఆశతో ఆరోగ్యం బాగాలేదు అనే సెలవు పెట్టి మొదటి సారిగా గంజాయి స్మగ్లింగ్ చేస్తూ పట్టుబడటం జరిగింది.పోలీస్‌స్టేషన్‌లో విచారణ జరుగుతుంది.

### హాట్ కేకులా మారిన మల్కాజ్‌గిరి ఎంపీ సీటు



**తెలంగాణ వీణ/ఉప్పల్:** మల్కాజ్గిరి టికెట్ కోసం బీజేపీలో తీవ్ర పోటీ నెలకొంది. ఎంపీ టికెట్ రేసులో ఏకంగా ఎనిమిది మంది బీజేపీ నేతలు ఉన్నట్లు తెలుస్తోంది. ఈటల రాజేందర్, మురళీధర్రావు, వీరేందర్ గౌడ్, చాడ సురేష్ రెడ్డి, పన్నాల హరీష్ రెడ్డి, కూన శ్రీశైలం గౌడ్, కరుణ గోపాల్, మల్క కొమురయ్య మధ్య మల్కాజ్గిరి ఎంపీ టికెట్ పోటీ ఉండటంతో అధిష్టానంలో గందరగోళం నెలకొన్నట్లు తెలుస్తోంది.

## గద్దర్ అవార్డును ప్రకటించిన సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం

**తెలంగాణ వీణ/ఓయూ:** గద్దర్ జయంతిని పురస్కరించుకొని తెలంగాణ ప్రభుత్వం సినీ ప్రముఖులకు, కళాకారులకు, రచయితలకు అందించే నంది అవార్డుల స్థానంలో గద్దర్ అవార్డులను ప్రకటించడం స్వాగతిస్తున్నట్లు తెలంగాణ విద్యార్థి ఉద్యమకారుల వేదిక రాష్ట్ర చైర్మన్ కంచర్ల బద్రి అన్నారు. ఈ రోజు ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజీ వేదికగా నిర్వహించిన ప్రెస్ మీట్ లో విద్యార్థి ఉద్యమ కారుల వేదిక సభ్యులు, వివిధ విద్యార్థి సంఘాల నాయకులు పాల్గొన్నారు. చైర్మన్ కంచర్ల బద్రి మాట్లాడుతూ "జానపద కళా భండాగారం గద్దర్, తెలంగాణ భాష, యాస, వివిధ కళా రూపాలకు ప్రతి రూపం గద్దర్. అంతరించి పోతున్న వివిధ తెలంగాణ సామజిక సంస్కృతిక కళారుపాలను నిలబెట్టుకొని , తెలంగాణా కళావైభవన్నీ కాంగ్రెస్ ప్రజా పాలనలో తిరిగి నిర్మాణం చేసుకోవాల్సిన అవసరం ఉంది. ధ్వంసమైన దగాపడ్డ తెలంగాణను పునర్నిర్మించుకోవాల్సిన ఆవశ్యకత ఉందని అన్నారు ". కన్వీనర్ కృష్ణలత మాట్లాడుతూ "తెలంగాణ సంస్కృతిక ప్రతిరూపమైన గద్దర్ పేరుతో సాంస్కృతిక యూనివర్సిటీ ని స్థాపించుకోవాల్సిన అవసరం ఉన్నది. కనుక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దీనిపైన కూడా సానుకూలమైన నిర్ణయాని తీసుకోవాలని కోరుతున్నాం అని అన్నారు.గౌరవ సలహాదారులు డా. నలిగంటి శరత్, డా. మోడెం రవి, టివిఎస్ ప్రెసిడెంట్ పూదరి హరీష్ గౌడ్, వైస్ చైర్మన్ లు పి. రాధిక, దూడపాక సురేష్, పిఎస్‌టియు వైస్ చెర్మన్ నారుమల్ల మహదేవ్, పాలమూరు యూనివర్సిటీ వైస్ చైర్మన్ పుట్ట రంజిత్, కో ఆర్డినేటర్లు కోట్ల ప్రమీల, తాళ్ల అజయ్, వస్కుల భూలత, పి. భాగ్య, ఓంకార్‌లు పాల్గొన్నారు.



## ఆర్టీసీ కార్మికుల సమస్యల సాధనే లక్ష్యం

**- టీఎంయూ స్టేట్ చీఫ్ వైస్ ప్రెసిడెంట్ మోహన్ లాల్**



**తెలంగాణ వీణ/అచ్చంపేట:** రాష్ట్రంలోని ఆర్టీసీ కార్మికుల సమస్యల సాధనకు తెలంగాణ మజ్దూర్ యూనియన్ కృషి చేస్తుందని యూనియన్ స్టేట్ చీఫ్ వైస్ ప్రెసిడెంట్ మోహన్ లాల్ అన్నారు .ఈ నెల 4 న హైదరాబాదులో ని ఎల్బి నగర్ లో జరగనున్న టీఎంయూ రాష్ట్ర సభకు తరలి వెళ్లేందుకు శుక్రవారం అచ్చంపేట డిపోలో సన్నాహక సమావేశం నిర్వహించారు .తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే ఆర్టీసీ కార్మికుల బతుకులు మారుతాయనుకుంటే టీఆర్ఎస్ ప్రభుత్వంలో కార్మికుల సమస్యలు రెట్టింపు అయ్యాయని అన్నారు .ఆర్టీసీ సంస్థను నిర్వీర్యం చేసే విధంగా గత ప్రభుత్వం నియంతల వ్యవహరించిందని ఆవేదన వ్యక్తం చేశారు. హైదరాబాదులో జరిగే సభకు అన్ని డిపోల నుండి కార్మికులు ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు .ఈ కార్యక్రమంలో టిఎం యూ రాష్ట్ర కార్యదర్శి నాగయ్య గౌడ్, డిపో ప్రెసిడెంట్ జంగి రెడ్డి ,నేతలు ఏకే గౌడ్, జేర్ రెడ్డి ,వెంకటయ్య, టీఆర్ సి రెడ్డి ,బివిఎస్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

## నిమ్స్ హాస్పిటల్‌లో కమలమ్మను పరామర్శించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి



**తెలంగాణ వీణ/ఉప్పల్:** నిమ్స్ హాస్పటల్‌లో అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స పొందుతున్నా చర్లపల్లి డివిజన్ కి చెందిన రాజేశ్వర్ రెడ్డి అమ్మ కమల ని పరామర్శించి మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లను కోరిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి.ఈ కార్యక్రమంలో విఆర్ఎస్ డాక్టర్ ఏ.ఎస్ రావు నగర్ డివిజన్ ప్రెసిడెంట్ కాసం మహిపాల్ రెడ్డి, బిఆర్ఎస్ చర్లపల్లి డివిజన్ నాయకులు శ్రీకాంత్ రెడ్డిలు పాల్గొన్నారు.

## ఇంద్రవెల్లి భారీ బహిరంగ సభలో కాంగ్రెస్ నాయకులు



**తెలంగాణ వీణ/వరంగల్ ప్రతినిధి:** అదిలాబాద్ జిల్లా ఇంద్రవెల్లిలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శుక్రవారం పర్యటించారు జిల్లాలో తొలి పర్యటనలో పలు గ్యారంటీ పథకాలను ప్రారంభించారు ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన ఆరు హామీల అమలులో భాగంగా త్వరలో రెండింటిని అమలు చేయనున్నట్లు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రకటించారు శుక్రవారం కేస్లాపూర్ నాగోబా ఆలయంలో మంత్రులు ఎమ్మెల్యేలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం పలు అభివృద్ధి పనులు శంకుస్థాపనలు చేశారు ఆయన అక్కడ ఏర్పాటు చేసిన దర్బార్ సభ వేదికలో స్వయం సహాయ సంఘాల సభ్యుల మహిళల సమావేశంలో సీఎం మాట్లాడుతూ మహిళల ఆత్మగౌరవం నిలబెట్టేలా కాంగ్రెస్ పని చేస్తుందన్నారు గతంలో కాంగ్రెస్ సీఎంలు మహిళలకు తక్కువ వడ్డీకి రుణాలు ఇచ్చారని గుర్తు చేశారు ఈ సందర్భంగా అతి త్వరలోనే రూ 500కి గ్యాస్ సిలిండర్ అందిస్తామని అలాగే 200 యూనిట్ల ఉచిత విద్యుత్ స్కీం అమలు చేస్తుమని ప్రకటించారు ఈ కార్యక్రమంలో ఇంద్రవెల్లి అమరుల స్థూపాన్ని గౌరవ వందనం సమర్పించారు జల్ జంగిల్ జమీన్ కోసం జరిగిన పోరాటంలో పోలీస్కల్పులో అమరులైన వారి కుటుంబ సభ్యులతో సీఎం రేవంత్ రెడ్డి అయ్యారు వారికి ఇళ్లస్థలాలు కేటాయించారు అక్కడనే అమరుల స్మృతివనానికి భూమి పూజ చేశారు అక్కడ సెంటర్లో ఏర్పాటు చేసిన బహిరంగ సభ నుంచి ఆయన ప్రసంగించారు ఈ బహిరంగ కార్యక్రమంలో పాల్గొన్న టిపిసిసి ఎస్సీ సెల్ రాష్ట్ర కన్వీనర్ అర్షం అశోక్ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు పత్తి కుమార్ నీరుకుళ్ళ గ్రామ మాజీ వార్డు మెంబర్ అర్షం రాజ్ కుమార్ సందీప్ సునీల్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నూతన భూహక్కు చట్టం పెత్తందార్ల కోసమే...

**- ఐయఫ్‌టియు జిల్లా సహాయ కార్యదర్శి గ్రీష్మ కుమార్**



**తెలంగాణ వీణ/నిడదవోలు:** నిడదవోలు కోర్టు వద్ద నూతన భూహక్కు చట్టాన్ని రద్దు చేయాలని న్యాయవాదులు నిర్వహిస్తున్న దీక్షా శిబిరాన్ని ఐ.యఫ్.టి.యు అనుబంధ ప్రగతిశీల భవన నిర్మాణ కార్మిక సంఘ బృందం సందర్శించి సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా ఐ.యఫ్.టి.యు జిల్లా సహాయ కార్యదర్శి ఈమని గ్రీష్మ కుమార్ మాట్లాడుతూ 31 రోజులు గా న్యాయాన్యాయ విచక్షణ కలిగిన న్యాయవాదులు దీక్ష లు చేస్తుంటే ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని, తాను తెచ్చిన నూతన భూహక్కు చట్టం అంతిమంగా పెత్తందార్లకు వరం గా మారుతుందని, ప్రజా భూములు పలుకుబడి కలిగిన వారి కబంధ హస్తాలలోకి చేజారి పోతాయని, ఈ నూతన భూహక్కు చట్టం పై ప్రజా వ్యతిరేకతలను పాలకపక్షం గుర్తించని పక్షంలో వారు ప్రజాగ్రహానికి గురవ్వడం ఖాయమని హెచ్చరించారు. ఒక పక్కన అసైన్డ్, బంజరు, దేవాదాయ, పోరంబోకు భూములను తన కనుసన్నల్లోని పెత్తందార్లకు కట్టబెట్టే లక్ష్యంతో ఈ నూతన భూహక్కు చట్టం తెచ్చిన జగన్మన్ ప్రభుత్వం మరోపక్కన 2024 ఎన్నికల నినాదం ఇది పెత్తందార్లకు – పేదలకు మధ్యన యుద్ధం అని ప్రగల్భాలు పలికడం మీ చిత్తశుద్ధి లేమికి నిదర్శనం అన్నారు.శిబిరాన్ని సందర్శించి ప్రగతిశీల భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు కందాళ సాయి, పాటంశెట్టి రాజేష్, యెల్లే రాజారావు, దిడ్ల నరేష్,చిన్నం మూర్తి, ఖండవల్లి దుర్గా రావు, సారె శ్రీను , క్రొవ్విడి చిన్న నాగరాజు, తదితరులు నాయకత్వం వహించారు.

## చింతలపూడి సర్కిల్ ఇన్స్పెక్టర్ సుధాకర్‌కి అభినందనలు



**తెలంగాణ వీణ/చింతలపూడి:** చింతలపూడి మండలంలో రోడ్లు ఇంత అద్వానంగా ఉన్న రాజకీయ నాయకులు ఎంపీ, ఎమ్మెల్యే,జడ్పిటిసి, ఎంపీపీ,సర్పంచులు, ఎంపీటీసీలు, గాని అధికారులు గానీ ఒక్కరు కూడా తమ పంచాయితీలో రోడ్లు తామే సరి చేసుకుంటే ఒక నాలుగు లక్షల ఐదు లక్షల అవుతుంది ప్రజలకు సేవ చేయడానికి మనం రాజకీయాల్లోకి వచ్చింది అని కూడా మర్చిపోయి, అటువంటి రోడ్లలోనే తిరుగుతున్నారే తప్ప గుంతలు పూడ్చుకోవాలని చిన్న ఆలోచన కూడా ఏ ఒక్కరికి రాలేదు. చింతలపూడి వచ్చిన మూడు రోజుల్లోనే సర్కిల్ ఇన్స్పెక్టర్ సుధాకర్ కి ఆ రోడ్లను చూసి మనసు చలించిపోయింది. మనం ఉద్యోగం చేస్తున్నది ప్రజల కోసమే కదా, ముందు నేరాలు–ఘోరాలు పక్కన పెడితే, ముందు సరైన రోడ్లైన గుంతలు పోర్చగలిగితే ప్రమాదాలు తగ్గుతాయి దానివల్ల మరణాల శాతం తగ్గుతుంది అని ఒక మహో తరమైన ఆలోచన అతని మనసులో వచ్చింది. అంటే నిజంగా మన సర్కిల్ ఇన్స్పెక్టర్ సుధాకర్ ఈ సర్కిల్లో పనిచేసిన అన్ని రోజులు మనం అతని చక్కగా చూసుకోవాలి. ఎక్కడ చిన్నచిన్న గొడవలు గాని, పేకాటలు గాని, కోడిపందాలు గానీ జరుగుతుంటే వెంటనే సమాచారం ఇచ్చి నేరములను తగ్గిస్తే అతనికి మంచి పేరు వస్తుంది ,తద్వారా ఈ సర్కిల్లోకి వచ్చిన తర్వాత ఇక్కడి నుండి డైరెక్ట్ గా డి.ఎస్.పి ప్రమోషన్తో అతను వెళ్లాలి అని కోరుకుంటూన్నారు. చింతలపూడి కి 15 కిలోమీటర్ల దూరంలో అల్లిపల్లి గ్రామంలో మేరీమాత ఉత్సవాలు జరుగుతుతరుణంలో చుట్టూ ప్రక్క గ్రామ ప్రజలు వారి ప్రయాణాలలో ఇటువంటి ప్రమాదాలు జరగకుండా ఉండటం కోసం సీఐ సుధాకర్ మంచి నిర్ణయం తీసుకున్నారని చింతలపూడి పట్టణ ప్రజలు వారికి కృతజ్ఞతలు తెలియపరిచారు.

## చింతలపూడిని పట్టిపీడిస్తున్న ట్రాఫిక్ సమస్యలు, రోడ్ల గుంతలు



**తెలంగాణ వీణ/చింతలపూడి:** చింతలపూడిని వేధిస్తున్న రోడ్లపై గుంతలు, రోడ్డు ప్రక్కన ఆక్రమణలు ఆపై ట్రాఫిక్ సమస్యలు. చింతలపూడిలో స్థానిక ఫైర్ స్టేషన్ పాత బస్టాండు గాంధీ బొమ్మ సెంటర్ వద్ద రోడ్లు గుంతలతో పూర్తిగా పాడై పోయాయి, ప్రయాణికులు భయాందోళనలతో ప్రయాణిస్తున్నారు. ఒక ప్రక్క రోడ్డుకు ఇరువైపులా చిరు వ్యాపారస్తులు రోడ్లపైనే వాహనాలను ఆపి రోడ్లను ఆక్రమించగా మరోవైపు రోడ్లపైనే తిరుగుతున్న ఆవులు, పందులు ప్రయాణికులకు ఎటు వెళ్లాలో తెలియక తమ వాహనాలను కంట్రోల్ చేయలేక గోతుల్లో పడిపోతున్నారు. మరియు యాక్సిడెంట్లు అయ్యి చాలామంది తీవ్ర గాయాలతో ఇబ్బందులు పడుతున్నారని స్థానికులు అంటున్నారు. యుద్ధ ప్రాతిపదికన గుంతలను పూడ్చి, రోడ్డు ప్రక్కన ఆక్రమణలను తొలగించి, మెయిన్ రోడ్డు కు ట్రాఫిక్ సమస్యలు రాకుండా చూడాలని స్థానికులు కోరుచున్నారు. మరియు రాత్రి సమయంలో సెంట్రల్ లైటింగ్ లేకపోవడం వలన వాహనదారులకు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని చింతలపూడి నగర పంచాయతీ అయ్యి మూడు సంవత్సరాలైనా ఇప్పటివరకు సెంట్రల్ లైటింగ్ వెళ్లడం లేదని ఇప్పటికైనా సెంట్రల్ లైటింగ్ వెలిగించి చింతలపూడి ని అభివృద్ధి చేయాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

## సమ్మక్క - సారలమ్మ జాతర పోస్టర్స్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే రేవూరి

**తెలంగాణ వీణ/వరంగల్ ప్రతినిధి:** 21 నుండి 24 వరకు జరిగే హనుమకొండ జిల్లా ఆత్మకూరు మండలం ఆగ్రహం పహాడ్ లోని శ్రీ సమ్మక్క సారలమ్మ జాతర పోస్టర్లను శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం పరకాల యందు పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి పూజారులు జాతర కమిటీ సభ్యులతో కలిసి ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు రూరల్ మండల అధ్యక్షులు నడికూడ ఆత్మకూర్ గీసుకొండ సంగెం మండలాల అధ్యక్షులు సర్పంచులు ఎంపీటీసీలు జడ్పిటిసిలు మాజీ సర్పంచులు మాజీ ఎంపిటిసిలు వార్డు మెంబర్లు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణంకు రండి

**- అధిక సంఖ్యలో హాజరై తీర్థప్రసాదాలను స్వీకరించండి**

**- కళ్యాణ కార్య నిర్వాహకులు డాక్టర్ విజయకుమార్**





**తెలంగాణ వీణ/భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో:** కొత్తగూడెం మున్సిపల్ పరిధిలోని సింగరేణి ప్రకాశం స్టేడియం గ్రౌండ్ లో శనివారం శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణం జరుగుతుందని ఈ కళ్యాణ మహోత్సవానికి ప్రజలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదాలను స్వీకరించాలని కళ్యాణ కార్య నిర్వాహకులు పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ విజయ్ కుమార్ తెలిపారు. శుక్రవారం కొత్తగూడెం డిఎస్పి కార్యాలయం పక్కన ఉన్న ఐఎంఏ హాల్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డాక్టర్ విజయ్ కుమార్ వెంకటేశ్వర స్వామి కళ్యాణానికి సంబంధించిన వివరాలను వెల్లడించారు. స్వామివారి కల్యాణానికి శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చిన్న జీయర్ స్వామి హాజరవుతారని పేర్కొన్నారు. చిన్న జీయర్ స్వామి సమక్షంలో కళ్యాణంను అత్యంత వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసినట్లు వివరించారు. కళ్యాణం ఆరు గంటల నుండి మొదలవుతుందని తెలిపారు. వికాస తరంగిణి సహకారంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు. కళ్యాణానికి హాజరయ్యే ప్రజలకు మంచినీటి సదుపాయం కల్పించడంతోపాటు తీర్థప్రసాదాలను అందిస్తామని తెలిపారు. కళ్యాణం జరిగే ప్రదేశం మధ్య ప్రత్యేక వైద్య శిబిరంతో పాటు ఫైర్ సేఫ్టీ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు చెప్పారు. కళ్యాణ మహోత్సవానికి పదిమంది వేద పండితులతో పాటుగా అర్చకులు సైతం హాజరవుతారని తెలిపారు. ఈ కళ్యాణానికి మంత్రులు తుమ్మల నాగేశ్వరావు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో పాటుగా కొత్తగూడెం ఎమ్మెల్యే సాంబశివరావు పాల్గొంటారని తెలిపారు. శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవ కార్యక్రమానికి భద్రాద్రి జిల్లా నలుమూలల నుండి ప్రజలు అధిక సంఖ్యలో హాజరై స్వామి వారి ఆశీస్సులు పొందాలని డాక్టర్ విజయ్ కుమార్ పేర్కొన్నారు. విలేకరుల సమావేశంలో కళ్యాణ మహోత్సవ నిర్వాహకుల బృందం సభ్యులు డాక్టర్ నాగరాజు వెంకటేశ్వరరావు లయన్ ఎంవి చౌదరి పూర్ణచందర్ తదితరులు పాల్గొన్నారు.

## దక్షిణ ఇండియా సైన్స్ ఫెయిర్ ఏపీ స్టేట్ లెవెల్ ఫస్ట్ ర్యాంక్ సాధించిన సుబ్బరాజు హైస్కూల్ విద్యార్థినిలు



**తెలంగాణ వీణ/చింతలపూడి:** చింతలపూడి లోని సుబ్బరాజు హైస్కూల్ లో రాజీవ్ థామస్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో దక్షిణ ఇండియా సైన్స్ ఫైర్ – 2024 లో ఏపి స్టేట్ లెవెల్ ఫస్ట్ ర్యాంక్ మరియు క్యాష్ అవార్డ్ ఇన్ గ్రూప్ సాధించిన కె సౌజన్య, ఎమ్ శ్రీ వర్షిణి, కె మహితలను,అదేవిధంగా వారికి గైడెన్స్ ఇచ్చిన కే.రవి కుమార్ మాస్టర్ నీ,విద్యార్థులను ప్రోత్సహించిన హెడ్ మాస్టర్ వి. మురళీ కృష్ణ గారిని ముఖ్య అతిథిగా పాల్గొన్న బోడ రాణి (అమ్మ) మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్ బోడ అనీష్ కుమార్ ఘనంగా సన్మానించి ,విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేసారు. బిఈ సందర్భంగా బోడ అనీష్ కుమార్ మాట్లాడుతూ రాబోయే రోజుల్లో సుబ్బరాజు హైస్కూల్ అంతర్జాతీయ స్థాయిలో కూడా బహుమతులు సాధించాలని కోరుకుంటున్నామని, గత కొన్ని సంవత్సరాలుగా 10 వ తరగతిలో ఎంతో మంచి ర్యాంకులు సాధించిన ఘనత ఒక్క సుబ్బరాజు హైస్కూల్ కే దక్కుతుందని , విద్యార్థులను తమ కన్న బిడ్డలుగా చదువులో రాణించేలా తీర్చిదిద్దుతున్న ఉపాధ్యాయులకు శిరస్సు వంచి పాదాభివందనం చేస్తున్నామని అన్నారు.రాజీవ్ థామస్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ మారుమూడి థామస్ ప్రధానోపాధ్యాయులు మురళీ కృష్ణ గారిని ప్రపంచ మేధావి డా.బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం అందించి శుభాకాంక్షలు తెలియజేశారు.బిఈ కార్యక్రమంలో హైస్కూల్ ఉపాధ్యాయులు చంద్రు రాజేంద్ర,జాన్ రాజు,వెంకన్న మాస్టారు తదితరులు పాల్గొన్నారు.

## విద్యా, వైద్య రంగాల అభివృద్దే లక్ష్యం

**- నిర్లక్ష్యంగా వ్యవహరించే విద్యుత్ సిబ్బందిపై కఠిన చర్యలు**

**- అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ**

**తెలంగాణ వీణ/అచ్చంపేట:** నల్లమల ప్రాంతంలో విద్య, వైద్య రంగాల అభివృద్దే లక్ష్యంగా ముందుకు వెలుతున్నట్లు అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీ కృష్ణ అన్నారు. శుక్రవారం అచ్చంపేట మండల సర్వసభ్య సమావేశం ఎంపీపీ శాంతా బాయి అధ్యక్షతన నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అథితిగా ఎమ్మెల్యే డాక్టర్ వంశీ కృష్ణ హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజక వర్గంలోని ప్రతి పాఠశాలలో విద్యార్థులకు అనుగుణంగా టాయిలెట్స్ నిర్మించాలని, మన ఊరి మన బడి కార్యక్రమంలో చేపట్టిన పనులు త్వరతి గతిస పూర్తి అయ్యే విదంగా అదికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. నల్లమలలో మూత బడిన పాఠశాలలను వచ్చేవిద్యా సంవత్సరంలో రీఓపెన్ చేయిస్తామని అన్నారు. గ్రామాలలో విద్యుత్ సమస్యలపై స్పందించని సిబ్బంది పై కఠిస చర్యలు తప్పవని హెచ్చరించారు. పచ్చే వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని గ్రామాలలో నీటి సమస్యరాకుండా ఆర్ డబ్ల్యూఎస్ అధికారులు ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని ఆదేశించారు. గ్రామాలలో మంచినీటి సరఫరా మైసర్ రిపైర్లకు 1.80 లక్షలు సాంక్షన్ చేయాలని జిల్లా కలెక్టర్ ను కోరినట్లు ఎమ్మెల్యే అలిపారు. సర్వసభ్య సమావేశానికి హాజరుకాని అధికారులపై కలెక్టర్ కు కాంప్లెయింట్ చేసి వారిపై చర్యలు తీసుకోవాలని ఎంపీడీఓను ఎమ్మెల్యే ఆదేశించారు. అసంతరం ఎమ్మెల్యేను ఎంపీపీ శాంతాబాయి లోక్యానాయక్, జెడ్పీటీసీమంత్ర్యానాయక్, వైస్ ఎంపీపీ అమరాపతి ఎంపీడీఓ సుదర్శన్ గౌడ్ లు సన్మానించారు. మండల సర్పంచ్ లను ఎమ్మెల్యే సన్మానించారు. ఈకార్యక్రమంలో అధికారులు దమయంతి, సందీప్, మదుబాబు. కృష్ణయ్య, బాల్ రాజు, నేతలు లోక్యానాయక్, భాస్కర్ వివిద గ్రామాల ఎంపిటీసీలు, మాజీ సర్పంచ్ లు పాల్గొన్నారు.



## మెర్సిడెజ్‌కు ఫార్ములా వన్ దిగ్గజం గుడ్ బై.. ఆ కంపెనీ కోసమేనా..?



ఫార్ములా వన్ దిగ్గజం లెవిస్ హామిల్టన్ సంచలన నిర్ణయం తీసుకున్నాడు. ప్రముఖ మెర్సిడెజ్ కంపెనీకి షాకిస్తూ.. 10 ఏండ్ల బంధానికి ముగింపు పలకనున్నాడు. నిరుడు ఏడాది పాటు తన మెర్సిడెజ్ కాంట్రాక్ట్‌ను పొడిగించిన ఈ స్టార్ రేసర్ కొత్త కంపెనీతో ఒప్పందానికి సిద్ధమవుతున్నాడు. రేసింగ్ కార్లకు పాపులర్ అయిన ఫెరారీ కంపెనీతో హామిల్టన్ అగ్రిమెంట్ కుదుర్చుకునే పనిలో ఉన్నాడు.ఇప్పటికే ఇరువర్గాల మధ్య చర్చలు నడుస్తున్నాయి. అన్నీ కుదిరితే 2026 వరకు ఈ లెజెండరీ రేసర్ ఫెరారీతో కొనసాగనున్నాడు. హామిల్టన్ స్థానంలో స్పెయిన్ డ్రైవర్ కార్లోస్ సైన్జ్ మెర్సిడెజ్ తరఫున బరిలోకి దిగనున్నాడు.

# నేపాల్‌ను చిత్తు చేసిన భారత్.. సెమీస్‌లోకి ఎంట్రీ..



దక్షిణాఫ్రికా వేదికగా జరుగుతున్న ఐసీసీ అండర్ – 19 పురుషుల ప్రపంచకప్‌లో భారత కుర్రాళ్ల అప్రతీహాత విజయాల పరంపర కొనసాగుతోంది. గ్రూప్ స్టేజ్‌లో వరుసగా మూడు మ్యాచ్‌లు గెలిచిన భారత్.. సూపర్ సిక్స్ స్టేజ్‌లోనూ ఆడిన రెండు మ్యాచ్‌లలో అద్భుత విజయాలు సాధించి సెమీస్ చేరుకుంది. బ్లూమ్‌ఫాంటైన్ వేదికగా శుక్రవారం నేపాల్‌తో ముగిసిన మ్యాచ్‌లో భారత్.. 132 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. భారత్ నిర్దేశించిన 298 పరుగుల ఛేదనలో నేపాల్.. 50 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 165 పరుగులు మాత్రమే చేయగలిగింది. భారత యువ స్పిన్నర్ సౌమీ పాండే 4 వికెట్లతో చెలరేగాడు. అంతకుముందు భారత ఇన్నింగ్స్‌లో సచిన్ దాస్ (116), ఉదయ్ సహరన్ (100) శతకాలతో కదంతొక్కడంతో భారత్.. 50 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి 297 పరుగులు చేసింది.భారీ ఛేదనలో నేపాల్ ఓపెనర్లు నెమ్మదిగా ఆడారు. ఓపెనర్లు దీపక్ బొహర (42 బంతుల్లో 22, 3 ఫోర్లు), అర్జున్ కుమల్ (64 బంతుల్లో 26, 3 ఫోర్లు) 13 ఓవర్ల పాటు ఆడి 48 పరుగులు జతచేశారు. రాజ్ లింబాని భారత్‌కు తొలి షాకిచ్చాడు. అతడే వేసిన 13వ ఓవర్ రెండో బంతికి దీపక్ బొహర.. లింబానికే క్యాచ్ ఇచ్చాడు. అప్పట్నుంచి నేపాల్ వరుసగా వికెట్లు కోల్పోయింది. వన్‌డౌన్ బ్యాటర్ ఉత్తమ్ తపమగర్ (8)ను సౌమీ పాండే ఔట్ చేశాడు.కెప్టెన్ దేవ్ ఖనల్ (53 బంతుల్లో 33, 2 ఫోర్లు) కొంతసేపు క్రీజులో నిలబడ్డాడు. కానీ అతడికి అండగా నిలిచేవాళ్లే కరువయ్యారు. బిషల్ బిక్రమ్ (1), దీపక్ దుమ్రె (0) , గుల్షన్ ఝూ (1), దీపేశ్ కండెల్ (5)లు సింగిల్ డిజిట్‌కే పరిమితమయ్యారు. ఆఖర్లో ఆకాశ్ చంద్ (35 బంతుల్లో 19 నాటౌట్), దుర్గేశ్ గుప్తా ( 43 బంతుల్లో 29, 2 ఫోర్లు, 1 సిక్స్)లు నేపాల్ ఆలౌట్ కాకుండా కాపాడారు. ఈ ఇద్దరూ సుమారు 12 ఓవర్ల పాటు క్రీజులో నిలిచి ఆఖరి వికెట్‌కు 45 పరుగులు జోడించడం విశేషం.

# స్వదేశంలో తొలి సెంచరీ.. దిగ్గజాల సరసన యశస్వీ..



ఇంగ్లండ్‌తో విశాఖపట్నం వేదికగా నేటి నుంచి మొదలైన రెండో టెస్టులో భారత యువ ఓపెనర్ యశస్వీ జైస్వాల్ సెంచరీతో కదం తొక్కాడు. రోహిత్ శర్మ, శుభ్‌మన్ గిల్, శ్రేయస్ అయ్యర్ వంటి స్టార్ ఆటగాళ్లు విఫలమైన చోట.. జైస్వాల్ శతకం బాదాడు. 151 బంతుల్లో సెంచరీ చేసిన జైస్వాల్‌కు స్వదేశంలో ఇదే మొదటి (టెస్టులలో) మూడంకెల స్కోరు. ఈ హండ్రెండ్ ద్వారా జైస్వాల్ దిగ్గజాల సరసన చేరాడు. 23 ఏండ్ల లోపే స్వదేశంతో పాటు విదేశాల్లో సెంచరీలు చేసిన దిగ్గజ బ్యాటర్ల సరసన చేరాడు.గతేడాది వెస్టిండీస్‌తో టెస్టు సిరీస్‌లో ఎంట్రీ ఇచ్చి ఆడిన తొలి ఇన్నింగ్స్‌లోనే భారీ శతకం (171) బాదిన జైస్వాల్.. తాజాగా విశాఖపట్నంలోనూ సెంచరీ చేశాడు. తద్వారా 23 ఏండ్లకే స్వదేశంతో పాటు విదేశాల్లోనూ శతకాలు చేసిన నాలుగో బ్యాటర్‌గా నిలిచాడు. ఈ జాబితాలో భారత క్రికెట్ దిగ్గజాలు రవిశాస్త్రి, సచిన్ టెండూల్కర్, వినోద్ కాంబ్లీలు జైస్వాల్ కంటే ముందున్నారు. యాధృశ్చికంగా ఈ నలుగురూ ముంబై రంజీ జట్టుకు చెందినవాళ్లే కావడం గమనార్హం.

# యశస్వి అజేయ శతకం

**విశాఖపట్నం :** ఇంగ్లండ్‌తో శుక్రవారం ప్రారంభమైన రెండో టెస్టులో టీమిండియా తొలి ఇన్నింగ్స్‌లో 93 ఓవర్లలో ఆరు వికెట్ల నష్టానికి 336 పరుగులు చేసింది. విశాఖపట్నం వేదికగా జరుగుతున్న ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన భారత్ బ్యాటింగ్ ఎంచుకుంది. అయితే టీమిండియాకు ఆశించిన స్థాయిలో శుభారంభం లభించలేదు. ఓపెనర్ రోహిత్ శర్మ 14 పరుగులు మాత్రమే చేసి పెవిలియన్ చేరాడు. అయితే మరో ఓపెనర్ యశస్వి జైస్వాల్ మాత్రం తన పోరాటాన్ని కొనసాగించాడు. అతనికి శుభ్‌మన్ గిల్ అండగా నిలిచాడు. ఇద్దరు సమన్వయంతో బ్యాటింగ్ చేస్తూ స్కోరును ముందుకు తీసుకెళ్లారు. కానీ, 5 ఫోర్లతో 34 పరుగులు చేసి దూకుడు మీద కనిపించిన గిల్‌ను అండర్సన్ పెవిలియన్ పంపించాడు. దీంతో 49 పరుగుల భాగస్వామ్యానికి తెరపడింది.

### జైస్వాల్ పోరాటం..

గిల్ ఔటైనా యశస్వి జైస్వాల్ తన పోరాటాన్ని కొనసాగించాడు. అతనికి శ్రేయస్ అయ్యర్ సహకారం అందించాడు. అతనిఅండతో యశస్వి మరో కీలక పార్ట్‌నర్‌షిప్‌ను నమోదు చేశాడు. ఈ జోడీని విడగొట్టేందుకు ఇంగ్లండ్ బౌలర్లు చాలా సేపటి వరకు నిరీక్షించాల్సి వచ్చింది. చివరికీ 3 ఫోర్లతో 27 పరుగులు చేసిన శ్రేయస్‌ను టామ్ హార్ట్‌లీ వెనక్కి పంపా డు. ఈ క్రమంలో శ్రేయస్‌తో కలిసి యశస్వి మూడో వికెట్‌కు 90 పరుగులు జోడించాడు. తర్వాత వచ్చిన ఆరంగేట్రం ఆటగాడు రజత్ పటిదార్ కూడా యశస్వికి అండగా నిలిచాడు. అతనితో కలిసి యశస్వి తన పోరాటాన్ని కొనసాగించాడు. ఇద్దరి మధ్య మరో కీలక భాగస్వామ్యం నమోదైంది. అద్భుత ఇన్నింగ్స్ ఆడిన పటిదార్ 32 పరుగులు చేసి రెహాన్ వేసిన బంతికి క్లీన్‌బౌల్డ్ అయ్యాడు. దీంతో 60 పరుగుల నాలుగో వికెట్ భాగస్వామ్యానికి ఫుల్‌స్టాప్ పడింది.తర్వాత వచ్చిన అక్షర్ పటేల్‌తో కలిసి యశస్వి స్కోరును మరింత ముందుకు తీసుకెళ్లాడు. ఇద్దరు ఐదో వికెట్ 52 పరుగులు జోడించారు. అక్షర్ 4 ఫోర్లతో 27 పరుగులు సాధించాడు. కాగా, వికెట్ కీపర్ శ్రీకర్ భరత్ 17 పరుగులు చేసి వెనుదిరిగాడు. కీలక ఇన్నింగ్స్ ఆడిన యశస్వి జైస్వాల్ శుక్రవారం తొలి రోజు ఆట ముగిసే సమయానికి 257 బంతుల్లో 17 ఫోర్లు, ఐదు సిక్సర్లతో 179 పరుగులు చేసి అజేయంగా నిలిచాడు. అతనికి అశ్విన్ 5 (బ్యాటింగ్) అండగా ఉన్నాడు. ఇంగ్లండ్ బౌలర్లలో షోయబ్ బషీర్, రెహాన్ అహ్మద్‌లు రెండేసి వికెట్లను పడగొట్టారు.



# ఆన్‌లైన్‌లో పొట్టి ప్రపంచకప్ టికెట్లు.. ధర ఎంతంటే..?




ప్రతిష్ఠాత్మక టీ20 వరల్డ్ కప్ మ్యాచ్ టికెట్ల కోసం ఎదురుచూస్తున్న అభిమానులకు గుడ్‌న్యూస్. టోర్నీకి మరో ఆరునెలలు ఉండగానే ఐసీసీ మ్యాచ్ టికెట్లు అమ్మకానికి పెట్టింది. అది కూడా ప్రీ– బుకింగ్ పద్ధతిలో. ప్రతి ఒక్కరికి పారదర్శకంగా టికెట్లు లభించాలనే ఉద్దేశంతో పబ్లిక్ బ్యాలట్ ద్వారా వీటిని అందుబాటులో ఉంచింది. ఈ విషయాన్ని ఐసీసీ అధికారులు శుక్రవారం వెల్లడించారు.'అమెరికా, వెస్టిండీస్ వేదికగా జరుగనున్న పురుషుల టీ20 వరల్డ్ కప్ మ్యాచ్ టికెట్ల అమ్మకాలను ప్రారంభించినందుకు చాలా థ్రిల్లింగ్‌గా ఉంది. ప్రపంచలోని అభిమానులందరికీ నిష్పక్షపాతంగా టికెట్లు అందించాలనే ఆలోచనతో పబ్లిక్ బ్యాలట్ ద్వారా టికెట్లు అమ్ముతున్నాం.ఈ ఏడు రోజుల్లో ఎప్పుడైనా టికెట్లకు అప్లై చేసుకోవచ్చు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరుతున్నా' అని ఐసీసీ ఈవెంట్స్ హెడ్ క్రిస్ టెట్లే తెలిపాడు. పబ్లిక్ బ్యాలట్ ద్వారా టికెట్లనులో ఐసీసీ అందుబాటులో పెట్టింది. టికెట్ల ధరను 6 డాలర్ల నుంచి 25 డాలర్లుగా నిర్ణయించింది. భారతీయ కరెన్సీలో కనీస టికెట్ ధర రూ.497 కాగా అత్యధిక ధర రూ.2,070. ఈ విండో ద్వారా ఏకంగా 2.60 లక్షల టికెట్లను ఐసీసీ అమ్మకానికి పెట్టింది.

### ఒక్కరికి ఆరు టికెట్లు

వెబ్‌సైట్‌లో లాగిన్ అయ్యాక ఒక్కొక్కరు ఒక్క మ్యాచ్‌కు ఆరు టికెట్లకు దరఖాస్తు చేసుకోవచ్చు. అలా ఎన్ని మ్యాచ్‌లకైనా ఒక్కరు ఆరేసి టికెట్లకు అప్లై చేయవచ్చు. అంటిగ్వా సమయం ప్రకా రం ఫిబ్రవరి 7వ తేదీ రాత్రి 23 గంటల 59 నిమిషాల వరకు టికెట్లకు అప్లై చేసుకొనే వీలుంది.

## ఎదురులేని హైదరాబాద్



**హైదరాబాద్, ఆట ప్రతినిధి:** దేశవాళీ ప్రతిష్ఠాత్మక టోర్నీ రంజీ ట్రోఫీలో వరుస విజయాలతో దూసుకెళు న్న హైదరాబాద్.. ఐదో మ్యాచ్‌లోనూ అదే జోరు కొనసాగిస్తున్నది. ప్లేట్ గ్రూప్‌లో భాగంగా శుక్రవారం ప్రారంభమైన పోరులో మన బౌలర్లు సత్తాచాటడంతో మిజోరాం 199 పరుగులకు ఆలౌటైంది. రోహిత్ రాయుడు 4 వికెట్లు పడగొట్టాడు. అనంతరం మొదటి ఇన్నింగ్స్ ప్రారంభించిన హైదరాబాద్ తొలి రోజు ఆట ముగిసే సమయానికి ఒక వికెట్ కోల్పోయి 120 పరుగులు చేసింది. గత మ్యాచ్ ట్రిపుల్ సెంచరీ హీరో తన్మయ్ అగర్వాల్ (6) త్వరగా పెవిలి యన్ చేరగా.. కెప్టెన్ రాహుల్ సింగ్ (81), రోహిత్ రాయుడు (25) క్రీజులో ఉన్నారు. చేతిలో 9 వికెట్లు ఉన్న హైదరాబాద్ ప్రత్యర్థి స్కోరుకు ఇంకా 79 పరుగులు వెనుకబడి ఉంది. గత నాలుగు మ్యాచ్‌ల్లోనూ ఇన్నింగ్స్ విజయాలు అందుకున్న హైదరాబాద్.. అదే దిశగా సాగుతున్నది.

## వీరాభిమానితో రోడ్డుపై సచిన్ బాతాఖానీ!



లెజండరీ క్రికెటర్ సచిన్ టెండూల్కర్‌కి దేశవిదేశాల్లో అభిమానులు ఉన్నారు. క్రికెట్ నుంచి రిటైరై పదేళ్లు దాటినా ఇప్పటికీ సచిన్ పేరు చెబితే పూనకాలెత్తిపోయే అభిమానులు లక్షల్లో ఉంటారు. ఇలాంటివారిలో ఓ వీరాభిమాని గురించి సచిన్ 'ఎక్స్'లో పోస్ట్ చేసిన ఓ వీడియో ఇప్పుడు నెట్టింట తెగ వైరల్ అవుతోంది.సచిన్ గురువారంనాడు ముంబయిలో కారు వెళ్తుంటే, తన ముందు ఓ వ్యక్తి ముంబయి ఇండియన్స్ జెర్సీ ధరించి వెళ్ళడం కనిపించింది. అతని జెర్సీ వెనకాల 'ఐ మిస్ యూ టెండూల్కర్' అని ప్రింట్ చేసి ఉంది. అది చూసిన సచిన్, ఓవర్ టేక్ చేసి, ఆ స్కూటరిస్టును ఆపాడు. స్కూటర్ ఆపిన వ్యక్తి తల తిప్పి చూస్తే, కారులో సచిన్ కనిపించడంతో ఉబ్బితబ్బిబ్బయి పోయాడు. సచిన్ కు నమస్కారం చేసి, అతనంటే తనకి ఎంత ఇష్టమో చెప్పాడు. అంతటితో ఆగలేదు. తన చేతిపై సచిన్ పేరును పచ్చబొట్టు పొడిపించుకున్నానంటూ చేతిని చూపించడంతో సచిన్ కు నోట మాట రాలేదు. అతనికి సచిన్ షేక్ హ్యాండిచ్చి, థాంక్స్ చెప్పి అక్కడినుంచి కదిలాడు.ఈ సంఘటన గురించి సచిన్ వీడియో పోస్ట్ చేసి, 'ఈ సంఘటనతో నా మనసు సంతోషంతో నిండిపోయింది. ఊహించనివిధంగా, ఇలాంటివారు కనబరిచే ఆదరాభిమానాలు జీవితానికి ఎంతో ప్రత్యేకతను చేకూరుస్తాయి' అంటూ కామెంట్ పెట్టాడు.





## కూకట్‌పల్లిలో ఫ్యామిలీ స్టార్..
## విజయ్ దేవరకొండ షూటింగ్ విజువల్స్ వైరల్



టాలీవుడ్ స్టార్ హీరో విజయ్ దేవరకొండ బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో బిజీగా ఉన్నాడని తెలిసిందే. ప్రస్తుతం విజయ్ దేవరకొండ గీతగోవిందం సినిమాతో బాక్సాఫీస్‌ను షేక్ చేసిన పరశురాం డైరెక్షన్‌లో ఫ్యామిలీ స్టార్ సినిమా చేస్తున్నాడు. షూటింగ్ దశలో ఉన్న ఈ సినిమాకు సంబంధించి కొన్ని సీన్లను హైదరాబాద్‌లోని చిత్రీకరిస్తున్నట్టు ఇప్పటికే ఓ వార్త బయటకు వచ్చింది. మృణాళ్ ఠాకూర్, విజయ్ దేవరకొండ మధ్య వచ్చే సీన్లు చిత్రీకరిస్తున్నారని తాజా వీడియోతో అర్థమవుతోంది. తాజాగా మరో క్రేజీ అప్‌డేట్ విజువల్స్ రూపంలో నెట్టింట చక్కర్లు కొడుతోంది. ఫ్యామిలీ స్టార్ షూటింగ్ ప్రస్తుతం కూకట్‌పల్లిలో కొనసాగుతోంది. ఫ్యామిలీ మ్యాన్‌లా లుంగీ, టీ షర్ట్ వేసుకున్న విజయ్ దేవరకొండపై ఛేజింగ్ సీక్వెన్స్ షూట్ చేస్తున్నట్టు విజువల్స్ చెబుతున్నాయి. ఈ షూట్ వీడియో నెట్టింట వైరల్ అవుతోంది. 13గా వస్తోన్న ఈ మూవీ నుంచి మేకర్స్ లాంఛ్ చేసిన టైటిల్ లుక్, గ్లింప్స్ వీడియో నెట్టింట వైరల్ అవుతున్నాయి. ఈ మూవీలో బాలీవుడ్ భామ మృణాళ్ ఠాకూర్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. ఈ చిత్రాన్ని శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌పై దిల్ రాజు తెరకెక్కిస్తున్నారు. ఫ్యామిలీ స్టార్ టీజర్‌లో విజయ్ దేవరకొండ మ్యాన్లీ లుక్‌లో కనిపిస్తూ.. లైన్‌లో నిలబడి ఉల్లిపాయలు తేవడం.. టైంకు లేచి పిల్లలను రెడీ చేసి స్కూల్ పంపించడమనుకున్నావా.. సెటిల్‌మెంట్ అంటే..? అంటే అని అజయ్ ఘోష్ అంటుంటే.. భలే మాట్లాడతారన్నా మీరంతా.. ఏ ఉల్లిపాయలు లైన్‌లో నిలబడి కొంటే వాడు మనిషి కాదా..పిల్లలను రెడీ చేస్తే వాడు మగాడు కాదా.. ఐరనే వంచాలా ఏంటీ..? కొబ్బరికాయ తేవడం మర్చిపోయా.. తలకాయ కొట్టేశా అంటూ స్టైలిష్‌గా చెబుతున్న మాస్ డైలాగ్స్ సినిమాపై ఆసక్తిని పెంచుతున్నాయి. ఫ్యామిలీ స్టార్ శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌లో వస్తున్న 54వ ప్రాజెక్ట్.

## నన్ను క్షమించు అన్నయ్య.. చిరంజీవికి క్షమాపణలు చెప్పిన చిన్నికృష్ణ



టాలీవుడ్ ప్రముఖ సినీ రచయిత చిన్నికృష్ణ.. పద్మవిభూషణ్ మెగాస్టార్ చిరంజీవికి క్షమాపణలు చెప్పారు. 'ఇంద్ర'లాంటి బ్లాక్‌బస్టర్ హిట్ ఇచ్చినా తనను చిరంజీవి ఇంటికి పిలిచి భోజనం కూడా పెట్టలేదని అప్పట్లో చిన్నికృష్ణ సంచలన వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. అంతే కాకుండా చిరంజీవిని దుర్భాషలాడుతూ మాట్లాడారు. అయితే తాజాగా ఈ వ్యాఖ్యలపై చిరంజీవికి క్షమాపణలు చెబుతూ ఎమోషనల్ వీడియో విడుదల చేశాడు. చిరంజీవికి పద్మవిభూషణ్ వచ్చిందని తెలిసి చాలా సంతోషించా. ఆయనను కలిసి శుభాకాంక్షలు తెలిపాను. ఈ భూమ్మీద పుట్టిన అందరూ అనను కానీ కొందరు తప్పులు చేస్తారు. తప్పులు మాట్లాడతారు అన్నది నగ్నసత్యం. నా మీద నమ్మకంతో నన్ను పిలిచి ఇంద్ర సినిమా ఇచ్చిన చిరంజీవిగారిని నాకు బ్యాడ్ టైమ్ నడుస్తున్న సమయంలో పేర్లు చెప్పను కానీ కొందరి ప్రభావం వల్ల అన్నయ్యపై పలు వ్యాఖ్యలు చేశాను. నోటికొచ్చినట్లు మాట్లాడాను. ఇష్యూ జరిగినప్పటి నుంచి ఇప్పటిదాకా చిరంజీవిగారికి ఎదుటపడలేదు. ఆయనకు పద్మ విభూషణ్ వచ్చిందని విష్ చేయడానికి ఇంటికివెళితే ఆయన నన్ను రిసీవ్ చేసుకున్న విధానం, నా భార్యబిడ్డలు, వారి బాగోగులు గురించి అడిగిన తీరు చూసి నాలో నేనే బాధ పడ్డాను. 'ఇలాంటి వ్యక్తినా నా నోటితో తప్పుగా మాట్లాడాను' అని నా తప్పు తెలుసుకుని క్షమించమని అన్నయ్యను అడిగాను. ఎంతో ఆప్యాయంగా మాట్లాడారు. అన్నయ్య మనసారా మాట్లాడటమే కాకుండా 'కలిసి పని చేద్దాం.. మంచి కథ చూడు' అన్నారు. ఈసారి మీతో చేయబోయే సినిమా దేశమంతా గుర్తుంచుకునేలా ఉంటుంది అన్నయ్య. అంత గొప్ప కథ రాస్తాను. అంటూ అన్నయ్యకు తెలిపాను. మళ్లీ జన్మంటూ ఉంటే ఆయనకు సోదరుడిగా పుట్టాలని కోరుకుంటున్నాను అంటూ చిన్నికృష్ణ చెప్పుకొచ్చాడు.


## కొత్త పార్టీ పెట్టిన తమిళ సూపర్ స్టార్



తమిళ సూపర్ స్టార్ విజయ్ పొలిటికల్ ఎంట్రీ ఖరారైంది. ఆయన శుక్రవారం తమిళిగ వెట్రి కళగం పేరిట పార్టీని పెడుతున్నట్లు ప్రకటించారు. రాజకీయ మార్పు కోసం తమిళ నాడు తహతహలాడుతోందని, ప్రజలు మార్పును కోరుకుంటున్నారని విజయ్ అన్నారు. రాజకీయ అధికారంతోనే ఈ మార్పును తీసుకువచ్చే అవకాశం ఉందని అభిప్రాయపడ్డారు. రానున్న లోక్ సభ ఎన్నికల్లో కాకుండా 2026లో జరిగే అసెంబ్లీ ఎన్నికలతో బరిలోకి దిగాలన్నది విజయ్ వ్యూహంగా కనిపిస్తోంది. రజనీకాంత్, కమల హాసన్ ల దారిలోనే అగ్రశ్రేణి నటుడిగా పేరుతెచ్చుకున్న విజయ్ కు లక్షలాది మంది అభిమానులు ఉన్నారు. పేద ప్రజలకు అడపాదడపా సాయం అందిస్తూ తమిళనాడులో ఎంతో పేరు తెచ్చుకున్నారు. కొంతకాలంగా ఆయన రాజకీయ ప్రవేశం గురించి వార్తలు వెలువడుతూనే ఉన్నాయి. కాగా శుక్రవారం పార్టీ పేరును ప్రకటించడంతో ఆయన అభిమానులు హర్షధ్వానాలు వ్యక్తం చేస్తున్నారు.

## కొత్త సినిమాతో వస్తున్న మొగలిరేకులు హీరో..
## ఇంట్రెస్టింగ్‌గా 'ద 100' ఫస్ట్ లుక్ పోస్టర్

మొగలిరేకులు సీరియల్‌లో ఆర్కే నాయుడుగా బుల్లితెర ప్రేక్షకులకు అలరించిన టాలీవుడ్ నటుడు ఆర్కే సాగర్. 'సిద్ధార్థ' అనే సినిమాతో హీరోగా ఎంట్రీ ఇచ్చి, ప్రభాస్ 'మిస్టర్ ఫర్‌ఫెక్ట్', 'షాదీ ముబారక్ సినిమాలతో మంచి గుర్తింపు తెచ్చుకున్నాడు. ఇక చాలా గ్యాప్ తర్వాత ఆర్కే సాగర్ నటిస్తున్న తాజా చిత్రం 'ద 100'. ఈ సినిమాకు రాఘవ్ ఓంకార్ శశిధర్ దర్శకత్వం వహిస్తున్నాడు. గతంలో దర్శకుడు రాఘవ్ ఓంకార్ డైరెక్ట్ చేసిన ఇండిపెండెంట్ ఫిలిమ్స్ కు చాల అంతర్జాతీయ అవార్డ్స్ వచ్చాయి. ఈ నేపథ్యంలో 'ద 100' సినిమాతో దర్శకుడిగా వెండితెరకు పరిచయం అవుతున్నారు. తాజాగా ఈ సినిమా నుంచి మేకర్స్ ఫస్ట్ లుక్ విడుదల చేశారు. ఇక ఈ పోస్టర్ చూస్తుంటే సాగర్ పోలీస్ ఆఫీసర్‌గా కనిపించబోతున్నాడు. ఈ సినిమాపై దర్శకుడు రాఘవ్ ఓంకార్ మాట్లాడుతూ.. ఈ చిత్రంలో సాగర్ విక్రాంత అనే ఐపిఎస్ అధికారి పాత్రలో కనిపించబోతున్నట్లు తెలిపాడు. ఇక 'ద 100' చిత్రంలో తన పాత్ర కోసం ఆర్కే సాగర్ ఫిట్నెస్ మీద ప్రత్యేక శ్రద్ధ పెట్టినట్లు ఈ పోస్టర్ చూస్తే అర్థం అవుతుంది. టైటిల్ పోస్టర్ లో పంచింగ్ హ్యాండ్ ని గమనిస్తే.. ఇది ఒక ఇంట్రెస్టింగ్ కాన్సెప్ట్ తో మంచి యాక్షన్ ఎంతటైనర్ గా రాబోతుందని అర్థమవుతుంది. విక్రాంత్ ఐపిఎస్ పాత్రలో ఆర్కే సాగర్ ఇంప్రెస్ చేయనున్నాడు, ఇదొక ఎమోషనల్ యాక్షన్ థ్రిల్లర్ అలాగే కమర్షియల్ ఎలిమెంట్స్ ఉండబోతున్నాయని, ఇంట్రెస్టింగ్ స్క్రీన్ ప్లే తో ఈ సినిమా ఉంటుందని ఈ చిత్రం నిర్మాతలు తెలిపాడు. ఈ సినిమాకు శ్యామ్ కె నాయుడు సినిమాటోగ్రఫీ అందిస్తుండగా.. అర్జున్ రెడ్డి, యానిమల్ ఫేమ్ హర్షవర్ధన్ రామేశ్వర్ ఈ సినిమాకు సంగీతం అందిస్తున్నాడు. షూటింగ్ పూర్తి చేసుకుని ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్స్ పనుల్లో బిజీగా ఉన్న ఈ చిత్రం త్వరలోనే విడుదల తేదీని ప్రకటించనుంది.





## ప్రముఖ నటి, మోడల్ పూనమ్ పాండే మృతి!



సంచలన నటి, మోడల్ పూనమ్ పాండే కన్నుమూసింది. కొంతకాలంగా సర్వైకల్ కాన్సర్ తో బాధపడుతున్న పూనమ్ కాన్పూర్ లో గురువారం మరణించింది. ఆమె వయసు 32 ఏళ్లు. ఇన్ స్టాగ్రామ్ లో ఆమె మృతికి చెందిన ఒక పోస్ట్ వైరల్ అవుతోంది. టీమిండియా 2011 ప్రపంచ క్రికెట్ కప్ గెలిస్తే తాను నగ్నంగా పోజులిస్తానని ప్రకటించి తొలిసారిగా అందరి దృష్టిలోనూ పడింది పూనమ్. నషా అనే మూవీ ద్వారా 2013లో సినిమాల్లోకి అరంగేట్రం చేసిన పూనమ్.. మాలినీ అండ్ కో, లాకప్, ఖత్రోంకే ఖిలాడీ వంటి సినిమాలలో నటించింది. బిగ్ బాస్ సీజన్ 7లో పాల్గొంది. సామాజిక మాధ్యమాల్లో రెచ్చగొట్టే ప్రకటనలు, ఫోటోల ద్వారా తరచూ వివాదాల్లో తలదూర్చేది. శామ్ బాంబే అనే వ్యక్తిని పూనమ్ వివాహమాడినా, ఆ బంధం ఎంతో కాలం నిలవలేదు. శామ్ గృహ హింసకు పాల్పడుతున్నాడని, తరచూ తనపై చేయి చేసుకుంటున్నాడన్న అరోపణలతో 2020లో అతనినుంచి విడిపోయింది.

## 'విశ్వంభర'! రిలీజ్ ఎప్పుడంటే?

మెగాస్టార్ చిరంజీవి నటిస్తున్న విశ్వంభర మూవీ షూటింగ్ చకచకా సాగుతోంది. ఈ మూవీ కోసం చిరంజీవి తన శక్తి యుక్తులన్నీ ధారపోస్తున్నారు. తాజాగా తాను జిమ్ లో కసరత్తులు చేస్తున్న దృశ్యాలను ఎక్స్ లో విడుదల చేయగా, ఇవి వైరల్ అయ్యాయి. భారీ బడ్జెట్ తో తెరకెక్కిస్తున్న విశ్వంభర మూవీని వచ్చే ఏడాది సంక్రాంతి సందర్భంగా జనవరి10న రిలీజ్ చేయనున్నట్లు చిత్ర నిర్మాతలు తాజాగా ప్రకటించారు. దీంతో చిరు అభిమానుల్లో జోష్ వచ్చింది. చిత్ర యూనిట్ షేర్ చేసిన పోస్టర్ కూడా వైరల్ అవుతోంది. 'అతీత శక్తుల పోరాటం నుంచే లెజెండ్స్ అవతరిస్తారు' అంటూ ఈ పోస్టర్ ను షేర్ చేశారు. ఈ మూవీలో చిరు పక్కన మొదటిసారిగా అనుష్క శెట్టి హీరోయిన్‌గా నటిస్తున్నట్లు తెలుస్తోంది. యూవీ క్రియేషన్స్ బ్యానర్ పై రూపొందుతున్న ఈ మూవీకి కీరవాణి సంగీతం అందిస్తున్నారు.




## రిపోర్టర్లు కావలెను

తెలంగాణ వీణ
నిజం నిగ్గు తేలుద్దాం..
తెలుగు దినపత్రిక
69 TV తెలుగు

తెలుగు లో రాయగల సమర్థత ,
సమాజం పట్ల అవగాహన ఉంటే చాలు

తెలుగు రాష్ట్రాలలో సంచలనాలు సృష్టిస్తున్న
తెలంగాణ వీణ తెలుగు దినపత్రిక
మీకు సరైన వేదిక

అన్ని జిల్లాలు , మండలాలు, నియోజకవర్గాల పరిధిలో
పని చేసేందుకు అవకాశం కలిపిస్తోంది.

వివరాల కొరకు సంప్రదించల్సిన ఫోన్ నెంబర్ లు
91 90525 22626
91 98485 99616

email: telanganaveenaofficial@gmail.com
Website: https://telanganaveena.com/

Published and Printed by Vulloju Srinivas On Behlf of Sri Veena Publications Printed at Telalangana Veena Flat NO: 204 Mythri Apartments, Opp Bsnl Office Ecil,Kapra,Med
Responsibble for Selection of News Under The PRB ACT, Phone Number: 040 35668720, RNI Reg N0: TELTEL/12280 Reproduction in Whole or in Part Without Written